




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :119 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 3 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :119 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 3 JANUARY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## కోటిమంది కార్యకర్తల బీమాకు అవగాహన ఒప్పందం

- యునైటెడ్ ఇండియాతో పార్టీ తరపున లోకేశ్ ఎంఓయూ
- జనవరి 1 నుంచే ఇన్సూరెన్స్ కవర్ అయ్యేలా ఒప్పందం
- కోటిమంది కార్యకర్తల బీమా కోసం తొలివిడతలో రూ.42 కోట్లు చెల్లించిన పార్టీ
- ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద బీమా




**పెన్ పవర్ డెస్క్:**ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శరవేగంగా జరుగుతున్న విషయం తెలిసిందే. మరికొన్ని రోజుల్లో సభ్యత్వ నమోదు చారిత్రాత్మక మైలురాయిని చేరుకోబోతున్న నేపథ్యంలో కోటిమంది కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించేలా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఇన్సూరెన్స్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఈమేరకు మంత్రి లోకేశ్, యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్, ప్రాగ్మాటిక్ ఇన్స్యూరెన్స్

వివరాలు 2లో..




# ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ.. పలు కీలక నిర్ణయాలకు ఆమోదం

## రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు ఆమోదం

- ఏపీ కేబినెట్ నిర్ణయాలు ఇవే..!
- అమరావతిలో రెండు ఇంజినీరింగ్ కాలేజీల నిర్మాణం
- మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కు ఆమోదం
- భవనాలు, లేఅవుట్‌ల అనుమతుల బాధ్యత మున్సిపాలిటీలకు అప్పగింత

**అమరావతి పెన్ పవర్ :** రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అమరావతిలో రూ.2,733 కోట్లతో చేపట్టనున్న పనులతో పాటు సీఆర్‌డీఏ 44వ సమావేశంలో నిర్ణయం తీసుకున్న రెండు పనులకు ఆమోదముద్ర వేసింది. మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం తెలిపింది.భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతుల జారీ అధికారంపై సమావేశంలో చర్చ జరిగింది. అనుమతులు జారీ చేసే అధికారం మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్ట సవరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. తిరుపతిలో ఈఎస్‌ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచేందుకు, గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్‌ఐ

ఆస్పత్రి నిర్మాణానికి అంగీకారం తెలిపింది. ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది.

రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. నంద్యాల, వైఎస్ఆర్, కర్నూలు జిల్లాల్లో పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు మంత్రివర్గం అంగీకరించినట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగినట్లు సమాచారం.

## అనకాపల్లి టూ ఆనందపురం నేషనల్ హైవేకు వెయ్యి కోట్లు




**పెన్ పవర్ డెస్క్:** ఏపీకి కేంద్రం మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీ ప్రజలు చాలా కాలంగా ఎదురు చూస్తున్న పలు జాతీయ రహదారుల విస్తరణకు ఇటీవలే కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అనకాపల్లి – ఆనందపురం NH 16 కారిడార్ ను NH-516Cలో షీలానగర్ జంక్షన్‌ను కలుపుతూ 6-లేన్ యాక్సెస్ కంట్రోల్డ్ హైవే నిర్మాణానికి రూ. 963.93 కోట్లను మంజూరు చేసినట్లు తెలిపింది కేంద్రం.12.66 కి.మీ విస్తరించి ఉన్న ఈ లేన్ సబ్బవరం

వివరాలు 2లో..

## ఏపీ రైతులకు పండగ.. అకౌంట్ లో రూ. 20 వేలు వేస్తామని మంత్రి ప్రకటన



**పెన్ పవర్ డెస్క్:** రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది ఏపీ సర్కార్. రైతులకు కేంద్రం ఇస్తున్న రూ. 10వేలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున మరో రూ. 10వేలు ఇవ్వాలని ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అంతే కాకుండా.. మత్స్యకారులకు కూడా ఫిషింగ్ హాలిడే సమయంలో రూ. 20వేలు ఇవ్వాలని నిర్ణయించింది క్యాబినెట్. ఇవాళ ( జనవరి 2, 2025 ) జరిగిన సమావేశంలో మొత్తం 14అంశాలకు ఆమోదం తెలిపింది ఏపీ క్యాబినెట్. వచ్చే విద్యాసం వత్సరం నుండి తల్లికి వందనం చెల్లింపు ప్రారంభించాలని నిర్ణయించింది క్యాబినెట్.

వివరాలు 2లో..

## ఈ నెల 8న విశాఖకు రానున్న మోదీ

- నేరుగా ఏయూ ఇంజనీరింగ్ కాలేజీకి..
- అక్కడి నుంచే పలు ప్రాజెక్టులకు వర్చువల్ గా శంకుస్థాపన
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్



**పెన్ పవర్ డెస్క్:** ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8న ఆంధ్రప్రదేశ్ లో పర్యటించనున్నారు. ఈ టూర్ కు సంబంధించి ప్రధాని కార్యాలయం ఏపీ అధికారులకు సమాచారం అందించింది. ఈ నెల 8న ప్రధాని మోదీ విశాఖపట్నంలో ల్యాండ్ అవుతారని, అక్కడి నుంచి నేరుగా ఆంధ్రా యూనివర్సిటీ

వివరాలు 2లో..

## టీడీపీ కుటుంబాలకు గ్రామ బహిష్కరణ

- టీడీపీకి చెందిన 7 కుటుంబాలను వెలివేసిన గ్రామ పెద్దలు
- కాకినాడ జిల్లా ఉప్పుమిల్లి గ్రామంలో దారుణ ఘటన
- టీడీపీ కుటుంబాలపై వైసీపీకి చెందిన గ్రామ పెద్దల బహిష్కరణ
- వారికి గ్రామస్తులెవరూ సహకరించకూడదని ఆదేశం



**పెన్ పవర్ డెస్క్:**కాలం మారుతున్నా కొందరి మనస్తత్వాలు మాత్రం మారడం లేదు. పాత పోకడలను కొనసాగిస్తూ పంతాలకు పోతున్నారు. కక్షలతో సాటి మనుషుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా కాకినాడ జిల్లా కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామంలో అమానుష ఘటన చోటు చేసుకుంది. ఏడు కుటుంబాలను గ్రామ పెద్దలు వెలివేశారు. గ్రామ బహిష్కరణ విధించారు. గ్రామస్తులెవరూ వారికి సహకరించకూ డదని, శుభకార్యాలకు, పనులకు పిలవకూడదని

వివరాలు 2లో..

## పగవారు కూడా జైలుముఖం చూడకూడదు

- ఏం జరుగుతుందో అర్థం కాలేదన్న జానీ మాస్టర్
- భార్యపిల్లలు గుర్తొచ్చేవారని వెల్లడి
- తల్లి అనారోగ్యం కంగారు పెట్టేదని వివరణ
- తన భార్య అండగా నిలబడుతుందని తెలుసని ఉద్వేగం



**పెన్ పవర్ డెస్క్:**జానీ మాస్టర్ కి టాలీవుడ్ లో కొరియోగ్రఫర్ గా మంచి పేరు ఉంది. ఒక కారణంగా ఆయన ఈ మధ్య జైలుకి వెళ్లి వచ్చారు. ఆ సమయంలో సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఆయన గురించిన వార్తలే కనిపించాయి. ఆయన వ్యక్తిత్వాన్ని గురించిన చర్చలే

వివరాలు 2లో..

## బోరుగడ్డకు షాకిచ్చిన హైకోర్టు.. ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత

- అసభ్యకరమైన పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా.. అంటూ సీరియస్
- ఇలాంటి వారిని క్షమించడానికి వీల్లేదని తేల్చిచెప్పిన జడ్జి
- సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంపై అనంతపురంలో బోరుగడ్డపై కేసు



**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ నేత, రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్ ముందస్తు బెయిల్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. సోషల్ మీడియాలో పోస్టుల వ్యవ హారంపై అనంతపురం నాలుగో పట్టణ పోలీసులు బోరుగడ్డ అనిల్ కుమార్ పై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో తనను అరెస్టు చేయకుండా

వివరాలు 2లో..

## 123 ఏళ్ల చరిత్రలో 2024లోనే ఇండియాలో తీవ్రమైన ఎండలు



**పెన్ పవర్ డెస్క్:**1901 నుండి ఇండియాలో 2024లోనే అధికంగా ఎండలు చవిచూసిందని వెల్లడించింది ఐఎండీ. 123 ఏళ్లలో ఎప్పుడు లేనంతగా గత ఏడాదిలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది ఐఎండీ. 2016 లో నమోదైన ఉష్ణోగ్రతలను బ్రేక్ చేస్తూ 2024లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు బుధవారం ( జనవరి 1, 2025 ) రిలీజ్ చేసిన రిపోర్ట్ లో వెల్లడించింది వాతావరణ శాఖ. దేశవ్యాప్తంగా భూ ఉపరితల ఉష్ణోగ్రత సగటు 0.65 మేర పెరిగినట్లు తెలిపింది వాతావరణ శాఖ.ప్రపంచవ్యాప్తంగా కూడా గత ఏడాది ఎండ తీవ్రత ఎక్కువగా నమోదయ్యిందని తెలిపింది వాతావరణ శాఖ. వాతావరణంలో వస్తున్న మార్పులే ఉష్ణోగ్రత పెరగటానికి కారణమని పేర్కొంది ఐఎండీ. ఈ కారణంగానే ఎన్నడూ లేని విధంగా 2024లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది.ఇదిలా ఉండగా.. 2025 దేశంలోని చాలా ప్రాంతాలలో పగలు, రాత్రి ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని.. కొన్ని ప్రాంతాల్లో మాత్రం చలి అధికంగా ఉండే అవకాశం ఉందని తెలిపింది ఐఎండీ. వాయువ్య భారత ప్రాంతాలైన రాజస్థాన్ , గుజరాత్, ఉత్తర మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలలో పగటిపూట సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యి చలి తీవ్రత పెరుగుతుందని తెలిపింది వాతావరణ శాఖ.

## శుభ్ మన్ గిల్, సాయి సుదర్శన్‌లకు సీఐడీ సమన్లు!

- గుజరాత్‌తో పాటు దేశవ్యాప్తంగా పోంజీ స్కామ్ సంచలనం
- అధిక వడ్డీ ఆశచూపి ప్రజల వద్ద నుంచి రూ.6వేల కోట్లు సేకరించిన బీజెడ్ గ్రూప్
- ఇప్పటికే సీఐడీ అదుపులోకి బీజెడ్ గ్రూప్ అధినేత భూపేంద్ర సింగ్ ఝులా
- బీజెడ్ గ్రూపులో గుజరాత్ టైటాన్స్ ఆటగాళ్లు పెట్టుబడి పెట్టిన వైనం
- గిల్, సాయి సుదర్శన్, మోహిత్ శర్మ, రాహుల్ తేవాటియా తదితరుల ఇన్వెస్ట్‌మెంట్




**పెన్ పవర్ డెస్క్:**రూ. 6వేల కోట్ల పోంజీ స్కామ్ గుజరాత్‌తో పాటు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పుడీ కుంభకోణం సెగ క్రికెటర్లను తాకింది. అధిక వడ్డీ ఆశచూపి ప్రజల వద్ద నుంచి రూ.6వేల కోట్లు జమ చేసిన బీజెడ్

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రైతుల కోసం పథకాలు...

కొత్త ఏడాది రైతుల సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టింది. ప్రకృతి వైపరిత్యాలతో తల్లడిల్లుతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రధాని ఫసల్ బీమా యోజన పరిధిని పెంచింది. ఇందుకు 69 వేల 515 కోట్లు ఈ పథకానికి కేటాయించింది. ఈ పథకంతో 4 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. అంతేకాకుండా పీఎం ఫసల్ బీమా యోజనలో మార్పులు చేశారు. 23 రాష్ట్రాలకు , 4 కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈ పథకంలో భాగస్వామ్యం ఉంది. అయితే బీమా చెల్లింపు విషయంలో ఈశాన్య రాష్ట్రాలకు 90 శాతం ప్రీమియంను కేంద్రమే భరించబోతోంది. మిగతా రాష్ట్రాల్లో 50 శాతం చెల్లిస్తారు.. మరోవైపు ఎరువులపై సబ్సిడీని పెంచింది కేంద్రం.. విపత్తు తీవ్రతను తగ్గించడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్.. ఈ సంవత్సరాన్ని రైతు సంక్షేమ సంవత్సరంగా ప్రధాని మోదీ ప్రకటించారని అన్నారు. ఫసల్ బీమా యోజన రైతు జీవితాల్లో గణనీయమైన మార్పును తెచ్చిందన్నారు. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం 11.9 లక్షల కోట్లు గత పదేళ్లలో ఖర్చు చేసినట్టు వెల్లడించారు. అంతేకాదు 2025లో తొలి క్యాబినెట్ భేటీని ప్రధాని మోదీ రైతులకు అంకితం చేసింది కేంద్రంఇక డీఏపీపై అదనపు భారాన్ని కేంద్రమే భరించనుంది. ఇకపై ఒక 50 కిలోల డీఏపీ బస్తా 1350 రూపాయలకే లభ్యం కానుంది. కేంద్రం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది రైతులకు లబ్ధి చూకూరనుంది. అదేవిధంగా ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ'కి కేంద్రం రూ.800 కోట్ల నిధిని ఏర్పాటు చేసింది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో నిర్వహించిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు.క్యాబినెట్ నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు ప్రధానిమోదీ. రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం తమదేనని.. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే మన రైతులు గర్వకారణమన్నారు. 2025 మొదటి క్యాబినెట్ భేటీని రైతుల శ్రేయస్సు కోసం అంకితం చేయడం?ఆనందంగా ఉందన్నారు మోదీ.2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేసి 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చింది. అయితే, భూస్థాయిలో ఉన్న వాస్తవాలు మాత్రం వ్యవసాయ విధానాల్లో ఉన్న లోపాలను, కార్పొరేట్ లాభాలను కాపాడే విధానాలను, ప్రతిపక్షాల గళాన్ని అణిచివేసే ప్రభుత్వ వైఖరిని వెల్లడించాయి. ప్రభుత్వం ప్రారంభంలోనే రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కొన్ని పథకాలను ప్రవేశపెట్టింది. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాలు రైతులకు ఏడాదికి రూ. 6,000 సాయం అందజేయడం ద్వారాఆర్థిక ఒత్తిడిని తగ్గించడమే లక్ష్యంగా ప్రవేశపెట్టబడ్డాయి.భూమి ఆరోగ్యకార్డులు, ప్రధానమంత్రి పంట భీమా యోజన వంటి పథకాలు సుస్థిర వ్యవసాయానికి, పంట నష్టాల నుంచి రక్షణకు ఉపయోగపడతాయని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులు, శీతల గిడ్డంగుల వంటి మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించే ప్రయత్నంగా గొప్పగా చాటుకున్నారు. కానీ, ఈ చర్యలు పరిమిత ప్రభావాన్ని మాత్రమే చూపించాయి. పిఎం కిసాన్ పథకం ద్వారా కొంతమంది రైతులకే లబ్ధి కలిగింది. అయితే కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు వంటి వారు పూర్తిగా ఈ పథకాల పరిధికి దూరంగా ఉన్నారు. పంట భీమా పథకాలు చాలా సందర్భాల్లో రైతులకు న్యాయమైన పరిహారం అందించలేకపోయాయి. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న లక్ష్యం దూరమైంది.జాతీయ నమూనా సర్వే కార్యాలయం (ఎన్ఎస్ఎస్ఒ) ప్రకారం, వ్యవసాయ కుటుంబం సగటు నెలసరి ఆదాయం కేవలం రూ. 10,218 మాత్రమే. ఇది బతుకుదెరువుకు సరిపడటం లేదు. 2020లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలు ఈ సమస్యలను మరింతగా వేగవంతం చేశాయి. వీటిని సంస్కరణలుగా ప్రచారం చేసినప్పటికీ, రైతులు వీటిని తమ జీవనోపాధిపై నేరుగా దాడిగా చూశారు. కనీస మద్దతు ధర (ఎంఎస్పి) వ్యవస్థను బలహీనపరచడం, వ్యవసాయ మార్కెట్లను కార్పొరేట్ సంస్థలకు అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాలు చిన్న రైతులను పెను ప్రమాదంలోకి నెట్టేశాయి. ఈ చట్టాలపై రైతుల నిరసనలు విరుచుకుపడ్డాయి. ముఖ్యంగా పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్ ప్రాంతాల రైతులు ఢిల్లీకి చేరి ఏడాదిన్నరపాటు శాంతియుత నిరసనలు కొనసాగించారు.కానీ ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించడానికి బదులుగా, కఠినమైన చర్యలను తీసుకుంది. నిరసనకారులపై టియర్ గ్యాస్, వాటర్ కాన్నన్లు వాడటంతో పాటు, 750 మందికి పైగా రైతులు అకాల మరణాల పాలయ్యారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చివరికి ఈ చట్టాలను 2021 నవంబరులో వెనక్కి తీసుకున్నప్పటికీ, రైతుల ప్రధాన డిమాండ్లలో ఒకటైన స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను ఇప్పటికీ అమలు చేయలేదు. పంటల ఉత్పత్తి ఖర్చును 1.5 రెట్లు ఎంఎస్పిగా నిర్ణయించడం వంటి అంశాలు ఇంకా ఎదురుచూస్తూనే ఉన్నాయి.రైతుల ఆర్థిక సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. భారత దేశంలో 86 శాతం మంది రైతులు రెండు హెక్టార్ల కంటే తక్కువ భూమిని కలిగి ఉన్న చిన్న రైతులే. వీరు పెరుగుతున్న ఖర్చులు, సంస్థాగతరుణాల లభ్యతలో లోపం, మార్కెట్ లో అస్థిరత వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకు ప్రభుత్తం తన ప్రాధాన్యతలను మారుస్తూ, రైతు జీవనోపాధిని సురక్షితంగా చేయడానికి దిశానిర్దేశం చేయాలి. వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులకు పథకాలు అందుబాటులోకి తెచ్చి, ఆర్థిక న్యాయం చేయాలి. రైతుల డిమాండ్లను తీర్చి, సమర్థనీయమైన వ్యవసాయ విధానాలను అమలు చేయడం ద్వారా మాత్రమే ఒక ప్రజాస్వామ్య భారతదేశం ఆవిర్భవించగలదు.

# కోటిమంది కార్యకర్తల బీమాకు అవగాహన ఒప్పందం

- మొదటి పేజీ తరువాయి

బ్రోకింగ్ ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. కోటిమంది కార్యకర్తల కోసం ఒకేమారు ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం. ఒప్పందం ప్రకారం 2025 జనవరి 1 నుంచి 2025 డిసెంబర్ 31 వరకు కోటిమంది కార్యకర్తల బీమా కోసం తొలివిడతలో రూ.42 కోట్లు పార్టీ చెల్లించింది. వచ్చే ఏడాది కూడా దాదాపు ఇదే మొత్తంలో ప్రీమియం సొమ్మును పార్టీనే చెల్లిస్తుంది. ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద బీమా లభిస్తుంది. కార్యకర్తల సంక్షేమనిధి సారధిగా యువనేత నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక కేడర్ సంక్షేమమే లక్ష్యంగా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఇప్పటి వరకూ రూ.138 కోట్లు ఖర్చుచేశారు. గత ప్రభుత్వంలో కేసుల్లో ఇరుక్కున్న కేడర్ కోసం న్యాయవిభాగాన్ని ఏర్పాటు చేశారు. వివిధ ప్రమాదాల్లో దెబ్బతిన్న కార్యకర్తలను ఆదుకునేందుకు కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేశారు. మృతిచెందిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్‌తో పాటు కృష్ణా జిల్లా చల్లపల్లిలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేసి ఉచితంగా విద్యనందిస్తున్నారు. కుటుంబసభ్యుల మాదిరి పార్టీ కేడర్ ను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు లోకేశ్ చేస్తున్న కృషిపై కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# ఈ నెల 8న విశాఖకు రానున్న మోదీ

- మొదటి పేజీ తరువాయి

చేరుకుంటారని తెలుస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రధానికి స్వాగతం పలుకుతారని అధికారులు తెలిపారు. ఎయిర్ పోర్ట్ నుంచి ప్రధానితో పాటు వారు కూడా ఏయూ చేరుకుంటారని వివరించారు. అక్కడి నుంచే ప్రధాని మోదీ ఏపీలోని పలు ప్రాజెక్టులకు వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారని సమాచారం.
ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు, రైల్వేజోన్ పరిపాలన భవనాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు మోదీ వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారు. అనంతరం జరిగే బహిరంగ సభలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ లతో కలిసి మోదీ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు కూడా పాల్గొంటారు. ఈమేరకు విశాఖ అధికారులకు పీఎంవో నుంచి సమాచారం అందిందని, అవసరమైన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారని సమాచారం.

# టీడీపీ కుటుంబాలకు గ్రామ బహిష్కరణ

- మొదటి పేజీ తరువాయి

ఆదేశించారు. గ్రామ బహిష్కరణకు గురైన కుటుంబాలన్నీ టీడీపీకి చెందినవే కావడం గమనార్హం. వివరాల్లోకి వెళ్తే... ధాన్యం పాట సొమ్ముల విషయంలో పాటు... రాజకీయ పార్టీలకు మద్దతును ప్రకటించే విషయంలో కూడా వివాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో టీడీపీకి చెందిన ఏడు కుటుంబాలను వెలివేస్తూ గ్రామ పెద్దలు తీర్మానించారని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశారు. వెలివేసిన గ్రామ పెద్దలు వైసీపీకి చెందినవారని బాధితులు తెలిపారు. వెలిపై కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో బాధితుడు మేడిశెట్టి దుర్గారావు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కాజులూరు తహసీల్దార్, గొల్లపాలెం ఎస్ఐలు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చారు. గ్రామ పెద్దలు, వెలి బాధితులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇరు వర్గాల మధ్య రాజీ చేసే దిశగా రెవెన్యూ, పోలీసు అధికారులు చర్చలు జరిపారు.

# పగవారు కూడా జైలుముఖం చూడకూడదు

- మొదటి పేజీ తరువాయి

నడిచాయి. ఆ తరువాత ఆయన బెయిల్ పై బయటికి వచ్చారు. తాజాగా 'జాఫర్' కి ఇచ్చిన ఇంటర్వ్యూలో జానీ మాస్టర్ అనేక విషయాలను గురించి ప్రస్తావించారు.
"నేను జైలుకి వెళ్లిన తరువాత .. అసలు నా లైఫ్ లో ఏం జరుగుతోంది అనేది నాకు అర్థం కాలేదు. సాయంత్రం కాగానే నా పిల్లలు .. నా భార్య .. మా అమ్మ గుర్తొచ్చారు. మా అమ్మకి ఆరోగ్యం సరిగ్గా ఉండేది కాదు .. ఆమె ఏమైపోతుందో అని కంగారు పడ్డాను. నా చుట్టూ చాలామంది ఉంటారు. వాళ్లు చూస్తే ఏమైనా అనుకుంటారేమోనని వాష్ రూమ్ కి వెళ్లి పెద్దగా ఏడ్చేవాడిని. జరిగిన సంఘటన విషయంలో నా భార్య సుమలత నాకు అండగా నిలబడుతుందని తెలుసు" అని అన్నారు.
" జీవితంలో జైలుకి వెళ్లకూడదు. పగవారు .. శత్రువులైనా సరే జీవితంలో జైలు ముఖం చూడకూడదనే నేను కోరుకుంటాను. నేనంటే పవన్ కల్యాణ్ గారికి .. చరణ్ గారికి చాలా ఇష్టం. నాకు కష్టం వచ్చినప్పుడు వాళ్లు సైలెంటుగా ఉన్నారనే ప్రచారం జరిగింది. నాపై వాళ్లకి నమ్మకం ఉండటం వల్లనే మౌనంగా ఉన్నారు. కొన్నిసార్లు మౌనమే మాట్లాడుతుంది. ఆ సమయంలో నాగబాబుగారు .. నా అభిమానులు ట్వీట్ చేశారు. వాళ్లకి నేను ఎప్పుడూ రుణపడి ఉంటాను" అని చెప్పారు.

# శుభ్ మన్ గిల్, సాయి సుదర్శన్‌లకు సీఐడీ సమన్లు!

- మొదటి పేజీ తరువాయి

గ్రూప్ అధినేత భూపేంద్ర సింగ్ ఝలాను ఇప్పటికే సీఐడీ అదుపులోకి తీసుకుంది. కాగా, బీజెడ్ గ్రూపులో ఐపీఎల్ ఫ్రాంచైజీ గుజరాత్ టైటాన్స్ ఆటగాళ్లు పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, మోహిత్ శర్మ, రాహుల్ తేవాటియా తదితరులు ఇందులో పెట్టుబడి పెట్టారట. బీజెడ్ గ్రూపునకు చెందిన రూ.450 కోట్లకు సంబంధించిన లావాదేవీలపై ప్రస్తుతం సీఐడీ విచారణ జరుపుతోంది. ఇందులో భాగంగా జీటీ క్రికెటర్లకు సమన్లు జారీ చేయనుందని తెలుస్తోంది. వారి నుంచి వివరాలు సేకరించిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోనుందని సమాచారం. ఇక గిల్ బీజెడ్ గ్రూపులో రూ. 1.95 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు అహ్మదాబాద్ మిర్రర్ నివేదిక వెల్లడించింది. అలాగే ఇతర క్రికెటర్లు కూడా తక్కువ మొత్తాల్లో ఇన్వెస్ట్ చేసినట్లు తెలిపింది.
కాగా, శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ) సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో ఉన్న విషయం తెలిసిందే. ఈ సిరీస్ ముగించుకుని స్వదేశానికి వచ్చిన తర్వాత అతనికి సమన్లు జారీ చేసి.. విచారించే అవకాశం ఉంది.

# బోరుగడ్డకు షాకిచ్చిన హైకోర్టు.. ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత

- మొదటి పేజీ తరువాయి

రక్షణ కల్పించాలంటూ బోరుగడ్డ అనిల్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై గురువారం హైకోర్టులో విచారణ జరగగా.. బోరుగడ్డకు నేరచరిత్ర ఉందని, రౌడీ షీట్ కూడా ఉందని పోలీసులు కోర్టుకు తెలిపారు.రెండు కేసుల్లో ఇప్పటికే అతడిపై చార్జిషీట్ దాఖలైందని చెప్పారు. దీంతో హైకోర్టు జడ్జి తీవ్రంగా స్పందించారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా అంటూ నిందితుడి తరఫు లాయర్ ను ప్రశ్నించారు. ఇలాంటి వారిని క్షమించడానికి వీల్లేదని, ముందస్తు బెయిల్ ఇవ్వలేమని జడ్జి వ్యాఖ్యానించారు. బోరుగడ్డ పిటిషన్ ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు.
గత ప్రభుత్వ హయాంలో బోరుగడ్డ ఐదేళ్లపాటు అరాచకంగా ప్రవర్తించాడని పోలీసులు ఆరోపించారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన రాందాస్ అథవాలె అనుచరుడినని చెప్పుకుంటూ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా చలామణి అయ్యాడన్నారు. మాజీ సీఎం జగన్ తో పాటు వైసీపీ నేతలతో అంటకాగుతూ నాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ చీఫ్ చంద్రబాబు, ఇతర నేతలపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెట్టాడని వివరించారు.

## ఏపీ రైతులకు పండగ.. అకౌంట్ లో రూ. 20 వేలు వేస్తామని మంత్రి ప్రకటన

- మొదటి పేజీ తరువాయి

జనవరి 8న ప్రధాని మోడీ విశాఖలో పర్యటించనున్న నేపథ్యంలో మోడీ పర్యటనకు సంబంధించి సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది క్యాబినెట్. ఈ పర్యటనలో గ్రీన్ హైడ్రోజెన్ హబ్ కు శంకుస్థాపన చేయనున్నారు మోడీ. దీంతో పాటు అమరావతిలో రూ. 2 వేల 723 కోట్లతో రెండు పనులకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించి త్వరలోనే కొత్త టెండర్లను ఆహ్వానించాలని నిర్ణయించింది క్యాబినెట్. ఈ సమావేశంలో మున్సిపల్ చట్టం సవరణకు ఆమోదం తెలిపింది క్యాబినెట్. సోలార్, విండ్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది క్యాబినెట్. క్యాబినెట్ నిర్ణయం పట్ల ఏపీ రైతులు, మత్స్యకారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## అనకాపల్లి టూ ఆనందపురం నేషనల్ హైవేకు వెయ్యి కోట్లు

- మొదటి పేజీ తరువాయి

గ్రామానికి తూర్పున మొదలై షీలానగర్ జంక్షన్‌లోని ప్రస్తుత పోర్టు రోడ్డులో గెయిల్ ఆఫీస్ దగ్గర ముగుస్తుంది.ఈ కారిడార్ వల్ల షీలానగర్–ఆనందపురం మధ్య ట్రాఫిక్ సమస్యలు తొలగి విశాఖపట్నం పోర్టుకు కనెక్టివిటీ పెరగనుంది. దీనివల్ల విశాఖపట్నం పోర్టు లాజిస్టికల్ ఎఫీషియన్సీ పెరుగుతుంది. అంతే కాకుండా ఈ కారిడార్ వల్ల విశాఖ నగరవాసుల ట్రాఫిక్ కష్టాలు కూడా తీరుతాయని చెప్పచ్చు.ఇదిలా ఉండగా.. అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో కూడా ఎన్డీయే ప్రభుత్వం నేపథ్యంలో ఏపీలోని పలు కీలక ప్రాజెక్టులు వేగం పుంజుకున్నాయి. రహదారి నిర్మాణాలకు సంబంధించి ఇప్పటికే పలుచోట్ల విస్తరణ పనులకు కేంద్రం ఆమోదం లభించగా... అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు పనులకు కూడా కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## లాలూ ప్రసాద్ యాదవ్ ఆఫర్... అలా స్పందించిన నితీశ్ కుమార్

బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు మాజీ సీఎం, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ ఓ ఆఫర్ ఇచ్చారు. నితీశ్ కుమార్‌కు మా (ఇండియా కూటమి) తలుపులు తెరిచే ఉన్నాయని, ఆయన కూడా తన గేట్లు తెరవాలన్నారు. రెండు వైపుల తెరిస్తేనే ఇరువైపుల రాకపోకలు సులభతరమవుతాయని వ్యాఖ్యానించారు. తద్వారా ఆయనను ఇండియా కూటమిలోకి ఆహ్వానించారు.లాలూ ప్రసాద్ చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధులు... నితీశ్ కుమార్‌ను ప్రశ్నించారు. మీరు కూటమిలోకి వస్తే స్వాగతిస్తామని లాలూ ప్రసాద్ యాదవ్ చెప్పారు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగారు. దీనికి నితీశ్ కుమార్ తన రెండు చేతులను జోడించి దండం పెట్టి, ఏ చిరునవ్వు నవ్వారు.

## ఆసుపత్రికి తీసుకెళ్తే చనిపోయాడన్నారు... స్పీడ్ బ్రేకర్ కుదుపులతో కదలికలు

### మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో ఘటన

### డిసెంబర్ 16న గుండెపోటుతో కుప్పకూలిన పాండురంగ

### ఆసుపత్రికి తీసుకెళ్లడంతో చనిపోయినట్లుగా ధృవీకరించిన డాక్టర్లు

### అంబులెన్స్‌లో ఇంటికి తీసుకు వెళుతుండగా వాహనం కుదుపులతో కదలికలు

### మరో ఆసుపత్రికి తీసుకు వెళ్లి సర్జరీ చేయించిన కుటుంబ సభ్యులు

ఓ వ్యక్తికి గుండెపోటు రాగా ఆసుపత్రికి తరలించడంతో పరీక్షించిన వైద్యులు అతను చనిపోయాడని చెప్పారు. దీంతో అతడిని అంబులెన్స్‌లో ఇంటికి తీసుకెళుతుండగా ఓ స్పీడ్ బ్రేకర్ వద్ద వాహనం కుదుపులకు గురైంది. ఈ కుదుపులతో చనిపోయిన (చనిపోయాడనుకున్న) వ్యక్తి శరీరంలో కదలికలు వచ్చాయి. మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో చోటు చేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.పాండురంగ అనే 65 ఏళ్ల వ్యక్తి గత ఏడాది డిసెంబర్ 16న గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు అతనిని సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించారు. అతనిని పరిశీలించిన డాక్టర్లు చనిపోయినట్లు చెప్పారు. డాక్టర్లు చనిపోయినట్లుగా ధృవీకరించడంతో గ్రామంలో అంత్యక్రియల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు.
కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు పాండురంగ ఇంటికి చేరుకొని మృతదేహం కోసం ఎదురు చూస్తున్నారు. మరోవైపు, మృతదేహాన్ని అంబులెన్స్‌లో సొంత గ్రామానికి తీసుకు వెళుతున్నారు. మార్గమధ్యలో ఓ స్పీడ్ బ్రేకర్ వద్ద వాహనం కుదుపులకు లోనైంది.ఈ కుదుపులతో మృతదేహం శరీరంలో కదలికలు వచ్చాయి. ఇది గమనించిన కుటుంబ సభ్యులు అదే అంబులెన్స్‌లో మరో ఆసుపత్రికి తీసుకువెళ్లగా ఆయన గుండెకు యాంజియోప్లాస్టీ సర్జరీ చేశారు. రెండు వారాల చికిత్స అనంతరం అతను కోలుకొని ఇంటికి వచ్చాడు.

# పౌష్టికాహారం కిట్లను సిద్ధం చేయండి






జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 2 :** జిల్లాలోని అంగన్వాడీల ద్వారా గర్భిణీలకు అందిస్తున్న బలవర్ధకమైన ఆహారంతో పాటు అదనంగా పౌష్టికాహారాన్ని (న్యూట్రీషన్) అందించేందుకు అవసరమైన కిట్లను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, ఐసీడిఎస్, డిఆర్డిఏ తదితర అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గర్భిణీ స్త్రీలలో హెమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉంటుందని, ఎక్కువగా చింతపండును వినియోగించడం ద్వారా హెమోగ్లోబిన్ తగ్గే అవకాశం ఉన్నందున, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. చింతపండుకు బదులుగా పులుపునిచ్చే ఇతర కాయగూరలను వంటల్లో వినియోగించుకునేలా ప్రజలకు వివరించాలని కలెక్టర్ సూచించారు. గర్భణీలలో హెమోగ్లోబిన్ శాతం పెంచేందుకు ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్న సంగతిని గుర్తుచేసారు. దీనితో పాటు జిల్లా యంత్రాంగం తరపున అదనంగా న్యూట్రిషన్ విలువలు కలిగిన డ్రైఫ్రూట్స్, పండ్లను అందించేలా కిట్లను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఇందుకోసం స్థానిక స్వయం సహాయక మహిళా సంఘాలు, ఐసీడిఎస్ లేదా ఇతర వ్యాపారవేత్తలతో మాట్లాడి సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీలు ఇచ్చే ఆహారంతో పాటు ఈ న్యూట్రిషన్ కిట్లను గర్భిణీ స్త్రీలు తీసుకోవడం ద్వారా వారిలో హెమోగ్లోబిన్ బాగా పెరిగే అవకాశం ఉంటుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కిట్లను రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రితో ప్రారంభోత్సవం చేయించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.విజయపార్వతీ, నోడల్ అధికారి డా. ఎం.వినోద్ కుమార్, జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డా. వాగ్దేవి, ఐసీడీఎస్ పథక సంచాలకులు టి.కనకదుర్గ ,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు వై.సత్యం నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, గ్రామ,వార్డు సచివాలయాల సమన్వయాధికారి బి.రామ్ గోపాల్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# కలెక్టర్ చేతుల మీదుగా డైరీల ఆవిష్కరణ





**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 2:** ఉద్యోగ సంఘాల వివిధ శాఖల నూతన ఆంగ్ల సంవత్సర డైరీ, క్యాలండర్ లను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో పలు శాఖల ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు.జిల్లా సమగ్ర అభివృద్ధికి సమష్టి తోడ్పాటు అవసరమన్నారు. అనంతరం రెవెన్యూ అసోసియేషన్, ఏపీ ఇరిగేషన్, రహదారులు మరియు భవనాలు శాఖ, మున్సిపల్ ఎంప్లాయిస్ వర్క్ చార్జర్లు అసోసియేషన్ ల డైరీలు, క్యాలండర్ లను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఎ పీజే ఏ సి అమరావతి రెవెన్యూ జిల్లా అధ్యక్షులు శ్రీరాం మూర్తి, ఏపీజేఏసీ అమరావతి జనరల్ సెక్రటరీ డి.జి.ప్రసాద రావు, జల వనరుల శాఖ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వి. గౌరీ నాయుడు, విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎం. ధనుంజయ నాయుడు, ఉపాధ్యక్షులు డి .ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్లు నిర్మాణం వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె అభిషేక్ గౌడ్ ఆదేశించారు.





**జాయింట్ సర్వే వేగంగా పూర్తి చేయండి.**

**జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ**

**పాడేరు, పెన్ పవర్ జనవరి 2.** అధికారులు,నెట్ వర్క్ ఆపరేటర్లు సంయుక్తంగా జాయింట్ సర్వే పూర్తి చేసి సెల్ టవర్ల నిర్మాణాలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ పేర్కొన్నారు.గురువారం ఆయన కార్యాలయం నుండి అటవీ శాఖ,రెవెన్యూ అధికారులు,బి.ఎస్.ఎన్.ఎల్, జియో,ఎయిర్ టెల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ టవర్ల నిర్మాణానికి ఎదరవుతున్న స్థలాల సమస్యలను అధికారులు సమన్వయంతో జాయింట్ సర్వే చేసి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. సర్వే రిపోర్టులు వెంటనే సమర్పించాలని గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్,గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతో పనిచేయాలని బి.ఎన్.ఎన్.ఎల్ అధికారులకు సూచించారు.రహదారుల సమస్యలను డి.ఎల్సలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కొయ్యూరు మండలంలో 6 సైట్ల సమస్యలు ఉన్నాయని, హుకుంపేట మండలం 1 ఉన్నాయని బి.ఎన్.ఎన్.ఎల్ అధికారులు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. స్థల సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్, తాహశీల్దారులను ఆదేశించారు.జియో. సెల్ టవర్ల నిర్మిణానికి ఇంకా 14 టవర్లకు అనుమతులు ఇవ్వాలని జియో అధికారులు కోరారు.వీటిలో 8 అనుమతులు ఫారెస్టు శాఖ నుండి రావాల్సి ఉందన్నారు. పెండింగ్ జాయింట్ సర్వేలు వేగంగా పూర్తి చేయాలని చెప్పారు.అధికారులు సక్రమంగా సహకారం అందించకపోతే తమ దృష్టికి తీసుకుని రావాలని సూచించారు.సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్,రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు కె. వేణుగోపాల్, జి.డేవిడ్. పంచాయతీ రాజ్ ఇ ఇ.టి.కొండయ్య పడాల్, జియో,ఎయిర్ టెల్,బిఎన్ ఎన్ ఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె నిద్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్





**కురుపాం /సీతానగరం, పెన్ పవర్, జనవరి 2 :** సీతానగరం మండలం జోగింపేట కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సు సందర్శించి

పల్లెనిద్ర కార్యక్రమంలో గురువారం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల భోజన శాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల విద్య, ఆరోగ్యం పై అత్యంత శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. బలవర్ధక నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని అన్నారు.

విద్యా బోధనపై విద్యార్థుల నుండి ఆరా తీశారు.

కొంత మంది విద్యార్థులు ఐఐటి కి ప్రిపేర్ అవుతున్నామని తెలపడంతో సంతోషాన్ని వ్యక్త పరిచారు. మంచి ర్యాంక్ తో ఉత్తీర్ణత చెంది ర్యాంక్ బోర్డులో పేర్లు ఉండేలా శ్రమించాలని సూచించారు.

విద్యార్థులకు ఆంగ్ల సబ్జెక్టు పై ఉన్న పట్టును ప్రశ్నలు వేసి పరిజ్ఞానాన్ని పరీక్షించారు. విద్యార్థుల నుంచి సరైన సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. మోడల్ టెస్ట్ లు నిర్వహించాలని ఆదేశించారు. నీట్ ఎంట్రెన్స్ లో ర్యాంకులు సాధించే విధంగా మంచి ఫ్యాకల్టి లను నియమించి అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. లాంగ్ టర్మ్ కోచింగ్ లు అందిస్తే విద్యార్థులు తప్పకుండా మెడిసిన్ సీట్లు సాధించే సత్తా ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థుల లక్ష్యాలను దృఢ సంకల్పంతో సాధన చేసి విజయతీరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉన్నత ఆశయాలు నెరవేరేవరకు లక్ష్యాలన్నది ప్రతి దినము ఏర్పాటు చేసుకోవాలని ఉద్భోధించారు. అనంతరం ఆర్ ఓ ప్లాంట్ రన్నింగ్ వాటర్ ను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రసన్న కుమార్, మండల విద్యా అధికారులు సూర్యదేవుడు, ఎం. వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు ధర్మరాజు, హాస్టల్ వార్డెన్ జి.టి. నాయుడు, సబ్జెక్టు టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జీకే వీధి మండలంలో జీతాలు లేక సచివాలయ ఉద్యోగుల అవస్థలు- పండగకు పస్తులేనా?







- అప్పులు చేసి జీవనం సాగిస్తున్న సిబ్బంది
- ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని అభ్యర్ధన

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగులకు గత మూడు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఎండనకా వాననక ఉన్నతాధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ పింఛన్ల పంపిణీలో మండలాన్ని ది బెస్ట్ అనిపిస్తూ పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగులకు జీతాలు లేక ఉసురుమని జీవనాన్ని సాగిస్తున్నారు. డిసెంబర్ 12వ తేదీన తమకు జీతాలు మంజూరు చేయాలని సచివాలయ ఉద్యోగులు ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన వారికి ఈ జనవరి నెలకు కూడా జీతాలు వచ్చేలా లేవు. సాధారణ గిరిజన కుటుంబాల నుండి వచ్చి జీతం పైనే ఆధారపడి జీవిస్తున్న ఉద్యోగులకు మూడు నెలలుగా జీతాలు లేకపోవడంతో కుటుంబ పోషణ వారికి తీవ్ర భారంగా ఘోషిస్తుంది. చాలామంది సచివాలయం ఉద్యోగులు బ్యాంకు లోన్లు తీసుకోవడం వలన సమయానికి ఈఎంఐలు కట్టలేక బ్యాంకుల నుండి వచ్చే ఒత్తిడిని భరించలేక సతమతమవుతున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లాలంటే తమ వాహనాలకు పెట్రోల్ పోసుకోవటానికి కూడా ఖర్చులకు డబ్బులు లేని స్థితిలో సచివాలయ ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారు. 2024 పాత సంవత్సరం పోయింది. 2025 కొత్త సంవత్సరంలోనైనా తమకు జీతాలు వస్తాయి అనే ఆశతో ఉద్యోగులు పనిచేస్తున్నారు. వడ్డీలకు అప్పులు తెచ్చి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. త్వరలో పండగ రానుంది. కనీసం పండగకు కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపటానికి కూడా ఆర్థిక స్తోమత లేక పండగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు సచివాలయ ఉద్యోగులు ఆవేదన వ్యక్తపరిచారు. సచివాలయ ఉద్యోగుల జీతాల నిలుపుదలపై ఎంపీడీవో ఉమామహేశ్వరరావు వివరణ అడగగా సచివాలయ ఉద్యోగుల జీతల కొరకు డేటా పంపించటం జరిగిందని, ఉన్నతాధికారులకు ఎస్టీఓకు డేటా పంపించామని, సాంకేతిక కారణాల వలన జీతాలు మంజూరు కాలేదని తెలిపారు. సచివాలయ ఉద్యోగుల జీతాల కొరకు మేం కూడా ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు.

# ఈ నెల 12 తేదీన యూత్ ఉత్సవ్

**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 2:** ఈనెల 12వ తేదీన యూత్ ఉత్సవ్ వేడుకల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ వెల్లడించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో యూత్ ఉత్సవ్ (యువజన ఉత్సవం) గోడ పత్రికను ఆవిష్కరించారు.స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని సెట్విజ్, లైన్స్ క్లబ్, ఐ ఆర్ పి డబ్ల్యూ ఎ, విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఆధ్వర్యంలో స్థానిక లైన్స్ క్లబ్ లో యూత్ ఉత్సవ్ వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొని విధంగా కృషిచేసి విజయవంతం చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంత యువతలోని సృజనాత్మకత వెలికి తీసేందుకు యూత్ ఉత్సవ్ కార్యక్రమం సదావకాశమని పేర్కొన్నారు. యూత్ ఉత్సవ్ కార్యక్రమాన్ని విజయంతం చేయాలని అన్నారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమెంటో లు బహుజరించనున్నామని, పాలోన్న వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేయను న్నామని తెలిపారు. ఆసక్తి కలిగినవారు ఈ నెల 9 హ తేదీలోగా దరఖాస్తులను అందజేయాలని కోరారు.మరిన్ని వివరాలకు 98484 18582, 63046 37663 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సెట్విజ్ సీఈవో రాజగోపాల్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు బి.ఎన్.బి.రావు, సామాజిక కార్యకర్త యు.శ్రీ హరి, ఐ ఆర్ పి డబ్ల్యూ ఎ సంస్థ డైరెక్టర్ పి.ప్రకాష్, యువజన సభ్యులు గణేష్, సత్యనారాయణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య విషయాలు, సికిల్ సెల్ ఎనీమియా పై కళా జాతర





**కురుపాం :పెన్ పవర్, జనవరి-2:** మొండెంఖల్లు పీహెచ్సీ ప్రాంతం కురుపాం మండలం జీలుగు మాను గూడ, అధ్వానం గూడ, లంకా జోడు, మూడు గ్రామాలలో రాజమహేంద్రవరానికి చెందిన వి ఎస్ ఆర్ రూరల్ మీడియా చే ఆరోగ్య విషయాలపై గురువారం కళాజాతర , కళాకారులు రఘురామ్, చిరంజీవి లచేత నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ వారి సౌజన్యంతో మొండెంఖల్లు పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్స్ బి.ప్రజ్ఞ, కె.వి.హర్ష వారి ఆదేశానుసారం ఈ కార్యక్రమాలు జరుగుతున్నది మొండెంఖల్ పిహెచ్సి వైద్య సిబ్బంది వారి నేతృత్వంలో కళాజాతర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎ. నాగేశ్వరరావు, జె. తిరుపతిరావు, సుజాత, సుప్రియ, జ్యోతి, మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో జన్యుపరంగా వచ్చే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి లక్షణాల కోసం వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం అలాగే దోమల వల్ల ప్రబలుడుతున్న మలేరియా ఫైలేరియా డెంగ్యూ వ్యాధుల కోసం పరిసరాల పరిశుభ్రత కోసం వివాహ వయస్సు మరియు ఇంటి వద్దనే కాన్పుల కోసం ప్రతి ఒక్కరు కూడా ఆహారం తినే ముందు మలవిసర్జన తరువాత చేతులు శుభ్రంగా సబ్బుతో కడుకోవాలని ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన మొదలగు అంశాలపై కళాజాతర నిర్వహించారు.

# ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో వక్తల ప్రశంసలు



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 2:** విద్యా బోధనలో తనదైన శైలి ప్రదర్శించి, విద్యాభ్యాసానికి తనే గతి అనిపించుకోవడంతోపాటు, విద్యార్థుల నోట ' స్తుతి'లా మారారంటూ ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు దోసపాటి సత్యవతిని ఉద్దేశించి పలువురు వక్తలు కొనియాడారు. ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన మండలంలోని టిడబ్ల్యూ ఆశ్రమ పాఠశాల బాయ్స్-2 ఉపాధ్యాయురాలు దోసపాటి సత్యవతి, దంపతులను గురువారం పాఠశాలలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో - ఎంపీపీ బడుగు రమేష్ బాబు, ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్, ఏటిడబ్ల్యూఓ క్రాంతి కుమార్, ఎంఈఓలు రాంబాబు, నాగభూషణం, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సన్యాసినాయుడు, వైస్ ప్రిన్సిపల్ మోహన్, ఆశ్రమ పాఠశాలల హెచ్ఎంలు ఎస్ బివిమూర్తి, దట్టెంమురళి, గోపాల్, మృదుభాషిణి, సంధ్య, గీతాంజలి, ప్రభుదాస్, దేవేశ్వరరావు, మహేంద్ర, జోరంగి సత్యనారాయణ, తదితర అన్ని ఆశ్రమ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, హెచ్ డబ్ల్యు ఓ లుతో పాటు స్థానిక హెచ్ డబ్ల్యుఓ దుమంతి వేణు, ఇతర సిబ్బంది పాల్గొని సన్మాన గ్రహీత దోసపాటి సత్యవతి దంపతులను దుస్సాలువా కప్పి ఘనంగా సన్మానించి, ఆమె చేసిన సేవలను కొనియాడారు.

# ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు చింతపల్లి మండల వైస్సార్సీపీ నాయకులు అభినందనల వెల్లువ



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 2:-** పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా పాడేరు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యుడు విశ్వేశ్వర రాజన్న మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు. నూతన సంవత్సర శుభ సందర్భంగా పది కాలాలపాటు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతూ గిరిజన ప్రాంత ప్రజలఆలోచనలకుఅనుగుణంగా పనిచేయాలని, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ప్రజలకు సేవ చేస్తూ ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాలలోని వివిధ సమస్యలపై ఆయనతో చర్చించారు. ముఖ్యంగా మన్యంలో వైకాపా పార్టీ బలోపేతానికి అవసరమైన, సలహాలు సూచనలతో పాటు వైకాపా పార్టీ పూర్వ వైభవానికి అనుసరించే విధివిధానాలపై చర్చించారు. ఈ అభినందనకార్యక్రమంలో పాడేరు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిదరి రాంబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీసా చట్టాన్ని ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు పెడతాం

- ఆదివాసీ జెఏసి,ఆదివాసీ పార్టీ నేతలు



**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 2 :**పీసా చట్టాన్ని ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు పెడతామని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్, భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు హెచ్చరించారు.పీసా చట్టం గురించి తెలిసిన వారు పీసా కమిటీలో ఉంటే పీసా చట్టం సక్రమంగా అమలౌతుందని ఆదివాసీ సమాజం ఆశా భావం వ్యక్తం చేస్తుంటే,ఆదివాసేతర పార్టీల కబంధ హస్తాలలో చిక్కి ,బానిసత్వం నీడలో ఉన్న కొంతమంది ఆదివాసీలు తమ పార్టీవారు పీసా కమిటీలలో నెగ్గాలని తెగ తాపత్రయం పడుతున్నట్లు తెలిసిందని,ఏ పార్టీలో ఉన్న,పార్టీలో లేకున్నా,ప్రతి ఆదివాసీ ఆదివాసీ హక్కులు, చట్టాల గురించి తెలుసు కోవాలని చెప్తున్నప్పటికి ఆదివాసేతర పార్టీల మోజులో పడి తెలుసుకోవడంలేదు,కానీ పీసా చట్టం లాంటి ఆదివాసీలకు పవిత్రమైన చట్టంకు కమిటీల ఎంపిక జరుగుతుంటే చట్టాలపై కనీస అవగాహన లేని వారిని పోటీలో పెట్టి ప్రజలకు ప్రలోభాలకు గురి చేసి కమిటీ ఎన్నికల్లో గెలవాలని కొంతమంది రాజకీయ నాయకులు అనుకొంటున్నారని,అంగ బలం,అర్థ బలంతో గెలిస్తే గెలవచ్చు, కానీ భవిష్యత్తులో పీసాచట్టం ప్రకారం గ్రామసభ తీర్మానంతోనే ఆయా గ్రామాలలో పనులు జరగాలి తప్పా, కమిటీలు ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే జైలుకు పోవలసి వస్తుందని,గతంలో ఎవరూ పట్టించుకోలేదు కనుక ఎదో జరిగిపోయింది, ప్రస్తుతం మాత్రం ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి మరియు భారత్ ఆదివాసీ పార్టీ రెండు కళ్లతో చూస్తుంటదని తేడా వస్తే చట్ట ఉల్లంఘన క్రింద క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి నాయకులు పాడి లోవరాజు,శ్యామల వరలక్ష్మి,మాకాడ బూరుగులయ్య, బూరుగుల వెంకట్రావు,రీమెల పాలు, లకే రామచంద్రుడు, కోర్రు బాబురావు,లోత పద్మ శ్రీను, అశోక్ లాల్,వంజరి శంకురమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి అభివృద్ధి దిశగా ప్రణాళికలు చేపట్టండి.





భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు.

**భీమిలి, పెన్ పవర్, జనవరి 02 :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో సముద్ర తీర ప్రాంతంగా, పర్యాటక ప్రాంతంగా, ఐ.టి. ప్రాంతంగా అంతర్జాతీయ విమానాశ్రయా నికి అతి సమీపంలోనున్న భీమిలి తీర ప్రాంతా న్ని అభివృద్ధికి ప్రణాళికలను చేపట్టాలని జీ.వీ ఎంసీ భీమిలి నియోజకవర్గం శాసనసభ్య లు గంటా శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆ యన జోన్-1 భీమిలి జోనల్ కార్యాలయంలో జోన్ 1,2,8 లకు సంబంధించి భీమిలి నియోజక వర్గం అభివృద్ధి కార్యక్రమాలపై జీ.వీ.ఎం.సీ ని ర్వహించిన సమీక్షా సమావేశానికి జీ.వీ.ఎం.సీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సమీక్షా సమావేశంలో ముందుగా జోన్ 1, 2 లకు సం బంధించి రోడ్లు, కాలువలు, వీధిలైట్లు పార్కులు, స్మశాన వాటికలు, మంచినీటి సరఫరా, సామా జిక భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, లేఅవుట్ ఓపెన్ స్పేస్ లు తదితర మౌలిక సదుపాయాల కల్పన, మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధి తదితర కార్యక్రమాలపై సంబంధిత ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేష న్ ద్వారా శాసనసభ్యులకు వివరించారు.

వివరాలను వీక్షించిన శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సమావేశానికి ముందుగా జీవీఎంసీ కమిషనర్ తో కలిసి మధు రవాడ లో పలు ప్రదేశాలలో పలు సమస్యలపై పర్యటించామని, నెల రోజుల్లో మధురవాడ ప్రాంతంలో టిడిఆర్ లు విడుదల చేస్తామని కమిషనర్ తెలిపారు అన్నారు. ముఖ్యంగా భీమిలి, తగరపువలస ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, అంతర్జాతీయ విమానాశ్ర యం సముద్రతీర ప్రాంతం, పర్యాటక ప్రాంతం, ఐటి ప్రాంతంగా భీమిలి అన్ని రంగాల్లో అభివృ ద్ధి చెందుతుందని, ప్రత్యేక ప్రాధాన్యతగా భీ మిలి అభివృద్ధికి జి.వి.ఎం.సి. ప్రణాళికలు చేప ట్టాలన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్లను విస్తర ణ చేసేటప్పుడు ఆస్తులు ఎక్కువగా కోల్పోకుం డా, ప్రజలు నష్టపోకుండా, అన్ని విధాలుగా ప్రణాళికలు చేపట్టి అవసరమైన మేరకు మాత్ర మే కావలసిన అడుగుల రోడ్ల విస్తరణ జరపాల న్నారు. అలాగే రూరల్ మండలాలు జీ.వీ.ఎం.సీ లో విలీనం చేసేందుకు కావలసిన ప్రణాళికలు, ప్రతిపాదనలు చేపట్టాలని, అలాగే పన్నులు ఆయా మండలాల్లో పెంచకుండా ఉండేటట్లుగా ఆ ప్రణాళిక ఉండాలని అన్నారు. కాలువలు, పార్కులు, ఖాళీ స్థలాలు, కళ్యాణ మండపాలు, సామాజిక భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, చెరువుల అభివృద్ధి, మంచినీటి సరఫరా, వీధి దీపాల సమస్యలు తదితర మౌలిక సదుపాయా లు కల్పించే విధంగా భీమిలి తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని జీవీఎంసీ కమిషనర్ కు శాసనసభ్యులు తెలిపారు. అనివార్య కారణాల వలన ఈ సమీక్ష సమావేశాన్ని పూర్తిగా కొనసా గించలేకపోతున్నామని, మరొకసారి ఈ సమీక్ష సమావేశాన్ని పూర్తిస్థాయిలో జోనల్ పరిధిలో భీమిలి నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని శాసన సభ్యులు తెలిపారు.అనంతరం జీవీఎంసీ కమి షనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలో గల అన్ని జోన్ల అభి వృద్ధికి జీ.వీ.ఎం.సీ సహకరిస్తుందని, నగరంలో ప్రజలకు కల్పించవలసినమౌలిక సదుపాయాలు కల్పన, ఇతర అభివృద్ధి పనులలో ఎక్కడైనా కొరత ఏర్పడినట్లు అయితే వాటిని గమనిస్తూ పనులు చేపడుతున్నామని, అ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు 2047 వరకు నగర అభి వృద్ధికి సరిపోయేటట్లుగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. భీమిలి ప్రాంతంలో నీటి సరఫరా సంతృప్తికరంగా లేనందున పూర్తిస్థాయి లో సరఫరాకు ప్రణాళికలు సిద్ధం చేశామని, మ ధురవాడలో భూగర్భ మురుగనీటి కాలువల పనులు పూర్తి చేస్తామని, ఇప్పటికే వార్డు కార్పొ రేటర్లు ప్రజా ప్రతినిధులు సమర్పించిన పలు అభివృద్ధి పనులకు 24 కోట్లు మంజూరు చేయ డం జరిగిందని, 130 కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ కేబుల్ వేస్తున్నామని కమిషనర్ తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో జనసేన పార్టీ ఇన్చార్జ్ సం దీప్, బిజెపి ఇంచార్జ్ రామానాయుడు, కార్పొరే టర్లు లొడగల అప్పారావు,పిసిని వరాహ నర్సిం హంగాడు చిన్ని కుమారి లక్ష్మి, పిల్లా మంగమ్మ, అదనపు కమిషనర్ ఆర్.సోమనారాయణ, ప్ర ధాన ఇంజనీర్ పి.శివప్రసాదరాజు, జోనల్ కమిషనర్లు, పి.ప్రసన్న వాణి, ఎం.వి.డి. ఫణి రామ్, హేమవతి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, పిడి-యు.సి.డి. పి.ఎం.సత్య వేణి, డిసిఆర్ ఎస్.శ్రీనివాస్. పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు ఏడు కొండలు, రత్నాకర్ రెడ్డి, శ్రీధర్, శాంతిరాజ్, డీసీపీ హరిదాస్, ఏసీపి లు రామకృష్ణ, తిరుప తిరావు, జీవీఎంసీ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# 8న దిశా సమావేశం

**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 2 :** జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటి (దిశా) సమావేశం జనవరి 8వ తేదీన జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బివి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. అరకు పార్లమెంట్ సభ్యులు డా. గుమ్మ తనూజ రాణి అధ్యక్షతన పార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి జరుగుతుందని ఆయన చెప్పారు. కమిటి సభ్యులు, అధికారులు సమావేశంలో పాల్గొనవలడినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# మైనారిటీ యువతకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ

**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 2 :** మైనారిటీ యువతకు నైపుణ్య అభివృద్ధిలో ఉచిత శిక్షణ ఇస్తున్నామని మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ఆర్ ఎస్ జాన్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. సొసైటీ ఫర్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ జనరేషన్, ఎంటర్ ప్రైస్ డెవలప్మెంట్ (%ూజుజుణూా%) సౌజన్యంతో రాష్ట మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని ఆయన చెప్పారు. జిల్లాలో గల ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బౌద్ధులు, పార్సీలు, జైనులు తదితర మైనారిటి వర్గాలకు చెందిన యువతకు ఆసక్తిగల రంగంలో నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరుగుతోందని ఆయన చెప్పారు. శిక్షణ పూర్తి అయిన పిదప ఉద్యోగ ఉపాధి కల్పించడం జరుగుతుందని ఆయన చెప్పారు. శిక్షణ మూడు నెలలు ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ కాలంలో వసతి, యూనిఫారం, బోజనం, స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. శిక్షణ అనంతరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తామని తెలిపారు. అర్హులైన మైనారిటి అభ్యర్థులు వారి విద్యార్హతలు, వయస్సు, ఆదార్, చిరునామా, ఫోన్ నెంబరు తదితర వివరాలతో బయో డేటాను విజయనగరం కలెక్టర్ కార్యాలయంలో గల జిల్లా మైనరిటి ఫైనాన్సు కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాలని ఆయన సూచించారు. వివరాలకు 08922-230250/ 94900 66050/ 99086 67294 ఫోన్ నంబరుకు సంప్రదించవచ్చని ఆయన చెప్పారు.

# ఔట్సోర్సింగ్ "చేరిక" తో... ఊపందుకున్న "భోధన"...!



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 2:** తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలంటూ సుమారు నెలరోజులుగా విధులను వీడి, వీధి లోనికి వెళ్ళిన అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులు, ఎట్టకేలకు మరలా విధుల్లోనికి రావడంతో ఇన్నాళ్లు నిలిచిపోయిన విద్యాబోధన ఊపందుకుంది. రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు మండలంలోని గురుకులకళాశాల, పాఠశాలల్లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులంతా సమ్మె బా(పా)ట పట్టడంతో గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యా బోధన పూర్తిగా నిలిచిపోయింది. ఒకవైపు పరీక్షలు ముంచుకొస్తున్నప్పటికీ, పాఠ్యాంశాలు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలను తీర్చాలంటూ పలువురు రాజకీయ నేతలు కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎట్టకేలకు ప్రభుత్వ పెద్దల సూత్రప్రాయఅంగీకారంతో అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులు ఈనెల ఒకటి, రెండు తేదీల్లో విధుల్లో చేరారు. దీనితో ప్రస్తుతం గురుకుల విద్యాలయాల్లో టీచింగ్ ఊపందుకుంది. ఈ పరిణామంతో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాలల, కళాశాలల యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# హోమ్ మంత్రి అమిత్ షాను భర్తరఫ్ చేయాలి-సి.పి.ఎం డిమాండ్






**విశాఖ దక్షిణం పెన్ పవర్, జనవరి 2. :**గత నెల 30వ తారీకు నుంచి సిపిఎం పార్టీ అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ పాదయాత్ర చేయటం మీకు తెలిసిందే ,నరసింహా రావు ఆధ్వర్యంలో దక్షిణ నియోజక వర్గం పరిధి సంతోష్ నగర్ మరియు ఆందోని నగర్ లో పాద యాత్ర చేస్తూ ప్రజలను జాగ్రత్త చేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు వై రాజు మాట్లాడుతూ %దీజీ% ఎజెండా అయినా ప్రైవేటీకరణ ఉదృతం చేయడానికి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కులం పేరుతో మతం పేరుతో వేరు చేస్తూ తన ఎజెండాను ప్రైవేటీక రణను చేస్తూ పోతున్నారు దీనిలో భాగంగానే హెూమ్ మినిస్టర్ అమిత్ షా గారు పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ను విమర్శించడం దేశ ప్రజల కు విస్మయం కలిగించిందని ఇలా ప్రజల దృష్టి మళ్లించి ప్రైవేటీకరణ చేస్తూ పోతున్నారని ఇది గమనించిన సిపిఎం పార్టీ ప్రజల ఐక్యం చేయడా నికి దేశవ్యాప్తంగా పల్లె పల్లెలో వాడ వాడలో ప్రజలందరినీ సమైక్యపరిచేందుకు ఈ కార్యక్ర మం చేపట్టామని ప్రజలందరూ ఐక్యంతో ఉండా లని ప్రైవేటీకరణ ప్రక్రియను వెంటనే ఆపాలని లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని అలా గే అంబేద్కర్ ని అవమానపరిచిన అమిత్ షా గారిని వెంటనే హెూమ్ మినిస్టర్ పదవి నుంచి భర్తరఫ్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జగదాంబ జోన్ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కే నర్సింగ రావు సి.ఐ.టి.యు గోవింద్ తదితరులు పాల్గొన్నా రు

## రైతులు రెవెన్యూ సభలను సద్వినియోగం చేసుకోవాలి...

● ఆర్.ఎస్.డిటి వేమల శివ....





**నాతవరం పెన్ పవర్ (జనవరి 02):** రైతులు తమ భూ సమస్యలపై గ్రామ రెవెన్యూ సభలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఎస్.డిటి వేమల శివ అన్నారు.గురువారం మండలంలో గల వలసంపేట గ్రామంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఇందులో రైతులు తమ భూ సమస్యలపై ఫిర్యాదులు దరఖాస్తు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్.డిటి శివ మాట్లాడుతూ భూ సమస్యలు ఐదు రకాలుగా ఉన్నాయని, జాయింట్ ఫీల్డ్ విభజన, పట్టాదారు పేరు నమోదు, జాయింట్ ఫీల్డ్ ముటేషన్,విస్తీర్ణం నందు వ్యత్యాసం, సర్వేనెంబర్ కొర్లేషన్ సవరణగా ఉన్నాయని అన్నారు.వీటి కొరకు ఫిర్యాదు దారులు దరఖాస్తుల రూపంలో అందజేయగా స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు ప్రగడ కృష్ణబాబు,టిడిపి పార్టీ నాయకులు,మిడతాన ప్రసాద్, వైసిపి మండల నాయకులు ఇటంశెట్టి శ్రీనివాసరావు, మిడతాన శ్రీరామ్ మూర్తి, రైతు ఉత్పత్తిదారుల సీఈవో రెల్లి జగ్గారావు, మండల సర్వేయర్ ప్రసాద్,వీఆర్వో బాబ్జి, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## పీసా ఉపాధ్యక్షుడు గా ఇంటికుప్పల రామకృష్ణరావు.





**కురుపాం ,పెన్ పవర్, జనవరి - 2:**మండలం మొండెంఖల్లు గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇంటికుప్పల గౌరీశంకర్ రావు అధ్యక్షతన ఎన్నికల అధికారిగా కృష్ణారావు పర్యవేక్షణ లో జరిగిన పీసా ఎన్నికల్లో ఉపాధ్యక్షుడు గిరిజన నాయకుడు ట్రైబల్ రైట్స్ ఫోరం (టి.ఆర్.ఎఫ్) జిల్లా అధ్యక్షులు నిత్యం గిరిజనలకు అందుబాటులో ఉండే గిరిజన హక్కుల కోసం పోరాటం చేస్తున్నటువంటి రామకృష్ణారావు ను పీసా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ ఎప్పుడూ అందుబాటులో ఉంటూ,గిరిజన హక్కులు కాపాడుతూ ,గిరిజనలకు అందవలసిన ప్రతి ఒక్కటి కూడా అందే విధంగా చూస్తానని ఈ అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు , కార్యదర్శి గా గౌడు సుదర్శన్ రావు ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న గిరిజనులందరు పాల్గొన్నారు.

# విద్యాంధ్రప్రదేశ్ ను మధ్యాంధ్రప్రదేశ్గా





- మార్చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కింది
- ప్రజలకు సంక్షేమానందించి నూతన వెలుగును నింపండి
- ఏడు నెలల పాలన ఏడిపించే పాలనగా మారిం ది.
- నూతన సంవత్సర దినోత్సవ వేడుకల్లో వాసుప ల్లి గణేష్ కుమార్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 02** :జగనన్న హయాంలో ఉన్న విద్యాంధ్రప్రదేశ్ నీ నేడు కూటమి ప్రభుత్వం మద్యంఆంధ్రప్రదేశ్ గా తయారు చేశారని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియో జకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమా ర్ మండిపడ్డారు. ఆశీలమెట్ట కార్యాల యంలో నూతన సంవత్సర దినోత్సవ వేడుకలు పురస్క రించుకుని దక్షిణ వైసిపి శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణే ష్ కుమార్ మాట్లాడుతూ గత మేనిఫెస్టోను టిడిపి వెబ్సైట్ నుంచి తొలగిస్తే.. నేడు మేనిఫె స్టోను చంద్రబాబు తన మెమొరీ నుంచి తీసే సాడని దుయ్యబట్టారు. అబద్దాలాడి అధికారం లోకి వచ్చిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ ను గాలికి వదిలేసిందనీ ఆరోపిం చారు. ఏడు నెలల కూటమిపాలన పూర్తిగా అట్టర్ ప్లాప్ అయిందన్నారు. గత ప్రభుత్వంలో కంటే 80% మద్యం 40% బీర్ల విక్రయాలు జరిగా యన్నారు. సంపద సృష్టించడం అంటే ఇదే నా చంద్రబాబు అంటూ వాసుపల్లి ప్రశ్నించారు. సీఎం సొంత నియోజకవర్గం కుప్పంలోనూ గం జాయి సాగు విచ్చలవిడిగా ఉందన్నారు. గతం లో జగన్మోహన్ రెడ్డి మత్స్యకారులను పథకాల తో పాటు నష్టపోయిన అనేక దుర్ఘటనలో తక్షణ సహాయంతో ఆదుకున్నారనీ గుర్తు చేశారు. మ త్స్యకారులు అంటే చిన్న చూపు చూస్తున్న చం ద్రబాబు వైఖరి మార్చుకోవాలన్నారు. ఏడు నెల ల పాలన కాస్త ప్రజలను ఏడిపించే పాలనగా మారిందన్నారు. నాడు జగన్మోహన్ రెడ్డి అందిం చిన పథకాలతో పేద మధ్య తరగతి కుటుంబా ల్లో వెలుగులు నిండాయన్నారు. కానీ అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వలన మరల వారి జీవితాల్లో చీకటి అలుముకున్నాయన్నా రు. ఈ నూతన సంవత్సర దినోత్సవ సందర్భం గా ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బుద్ధి మా ర్చుకొని ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా నాడు జగనన్న పథకాలతో పాటు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ ను కూడా ప్రజలకు అందించాలని వాసుపల్లి గణేష్కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దక్షిణ ప్రజల కు, వైసీపీ శ్రేణులకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో 34 వ వార్డ్ కార్పొరేటర్ తోట పద్మావతి , 27వ వార్డ్ మాజీ కార్పొరేటర్ అమ్మా జి , వార్డ్ అధ్యక్షులు పీతల వాసు, దశమంతు లు మాణిక్యాలరావు %డ% చిన్ని, దొడ్డి బాపు ఆనం ద్,అలుపన కనక రెడ్డి,బిసెట్టి ప్రసాద్, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్,ఆలయ గుడి చైర్మ న్లు లండ రమణ, వడ్డది దిలీప్,మాజీ డైరెక్టర్ నాగమణి,నీలపు లక్ష్మి,వాసరాల సుబ్రహ్మణ్యం (బుజ్జి), వైజాగ్పాటం రాజ్ పాత్రుడు,వివేకానంద అప్పారావు,తాడి రవి తేజ,కోన శంకర్, కోన ప్రకాష్,వాసుపల్లి రాజ్ కుమార్,బేవార మహేష్, వెంకటరావు, శివ,వాసుపల్లి బంగారమ్మ, సూరి బాబు,రామరాజు, చేపల రాజు, సాగర్,గుజరా పు రవి,రాము, జగన్, రమణమ్మ,సుధారెడ్డి, పోలవరపు ప్రసాద్ దంపతులు. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాండవ కాలువ మరమ్మతులు,లైనింగ్ పనులు వెంటనే చేపట్టాలి...





● తాండవ ప్రాజెక్ట్ ఛైర్మన్ కరక సత్యనారాయణ.....

**నాతవరం పెన్ పవర్ (జనవరి 02):** తాండవ కాలువ మరమ్మతులు,లైనింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన తాండవ జలాశయ అధికారితో కలిసి ఆయన ప్రాజెక్టును సందర్శించారు. ముందుగా తాండవ జలాశయ దిగువ భాగాన గల శ్రీ నల్లగొండమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండవ జలాశయం సంబంధించి ఎక్కడైనా తాండవ కాలువ మరమ్మత్తులు ఉన్న వాటికి వెంటనే పనులు ప్రారంభించాలని,అదేవిధంగా అసంపూర్ణంగా ఉన్న లైనింగ్ పనులు కూడా పూర్తి చేసి రైతులకు మేలు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ జలాశ కమిటీ వైస్ చైర్మన్ మేడపురెడ్డి జోగు బాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ,ఈఈ.బాలశౌరి, తాండవ డిఈ. అనురాధ, ఏఈ ప్రేమ్ కుమార్,శ్యామ్, మాజీ ఎంపీటీసీలు కాశపు నూకరాజు,శివలంక మల్లేశ్వరరావు,అప్పన్న సత్యనారాయణ, గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ తో పోరాడుతున్న 18 నెలల చిన్నారికి అండగా నిలిచి 30,000 రూపాయిలు అందజేసిన జనసేన పార్టీ సంయుక్త టిడిఎస్ ఫౌండేషన్

**గాజువాక పెన్ పవర్, జనవరి 02:** జీవీఎంసీ 65వ వార్డు సంజీవగిరి కాలనీలో నివాసముంటున్న రాజు ప్రైవేట్ కంపెనీ లో పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వీరికి ఒక పాప 18 నెలలు నిండిన ఒక బాబు ఉన్నాడు. ఆ బాబుకి క్యాన్సర్ వ్యాధి సోకడంతో కుటుంబ పోషణే భారంగా ఉన్న ఆ కుటుంబానికి బాబు ఆరోగ్య పరిస్థితి మరింత కుంగదీసింది. ఆ బాబు కుటుంబ పరిస్థితి తెలుసుకున్న 65వ వార్డు జనసేన పార్టీ యువ నాయకుడు ఢిల్లీ శ్వరరావు సనపల తోపాటు టీడీఎస్ సంస్థ సంయుక్తంగా ముందుకు వచ్చి 30,000 రూపాయిలు ఆర్థిక సహాయం అందజేసి ఆ బాధిత కుటుంబానికి బాసటగా నిలిచింది. ఆ బాలుడు పరిస్థితి వారి కుటుంబ పరిస్థితి స్థానిక శాసనసభ్యుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు దృష్టికి, జిల్లా కలెక్టర్ హరేంద్రప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడంతో వారు తక్షణమే స్పందించి ఆరోగ్యశ్రీ ద్వారా ఆ చిన్నారికి వైద్య సేవలు అందేలా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించాలని ఢిల్లీ సనపల తెలిపారు.ఈ కార్యక్రమం లో జి.విష్ణు, కె.శేఖర్, పి.అప్పలరెడ్డి, బి.గోవింద్, యం.అనిల్, కె.కృష్ణ, బి.సంతోష్ కుమార్, ఎస్.గోపికృష్ణ ,కార్తీక్,ఎస్.శ్రీను, కె.గణేష్, ఎల్.మహేష్, కె.హరికృష్ణ, ఎస్.అనిల్,హరి,కిరణ్,నాగరాజు,జగదీష్,బుజ్జి, బి.గణేష్,కిషోర్,ప్రసాద్, తదితర పాల్గొన్నారు.



## కళలు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు





**భీమిలి, పెన్ పవర్, జనవరి 02. :**చేనేత, హస్త కళలు అంతరించి పోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి మీద ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మధురవాడ శిల్పారామంలో 15 రోజున పాటు జరగనున్న అఖిల భారత చేనేత వస్త్ర ప్రదర్శనను గురువారం ప్రారంభించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంటిల్లపాది రోజుల తరబడి కష్టపడితే గానీ ఒక చేనేత వస్త్రం గానీ ఒక కొయ్య బొమ్మ గానీ తయారు చేయలేరన్నారు. తమ కష్టానికి తగ్గ ఆర్థిక ఫలితం లేక వదిలేస్తే ఆ కళ పూర్తిగా కనుమరుగైపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతో నైపుణ్యం గల వీరిని కార్మికులుగా కాకుండా కళాకారులుగా గుర్తిం చాలని కోరారు. ప్రభుత్వం మార్కెటింగ్ సౌక ర్యంతో పాటు సబ్సిడీలు, బ్యాంకు రుణాలు, ప్రోత్సాహకాలు ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉంద న్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సింహా చలం కొండపైన దేవస్థానం ఉద్యోగి పద్మనాభ రాజు ఏటికొప్పాక బొమ్మ ఇవ్వడం తనకు ఆనం దం కలిగించిందని, హస్త కళలను ప్రోత్సహిం చేలా ఇలాంటి బొమ్మలను బహుమతులుగా ఇవ్వాలని సూచించారు. ప్రదర్శనలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు 87 స్టాల్స్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన భీమిలి ఇంచార్జీ పం చకర్ల సందీప్, కార్పొరేటర్లు మొల్లి హేమ లత, లొడగల అప్పారావు, పిల్లా మంగమ్మ, కూటమి నాయకులు మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రా వు,దాసరి శ్రీనివాస్, జీవన్ కుమార్, గరే గుర్నా థ్, శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చెర్లోపాలెంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు....

ప్రారంభించిన జనసేన పార్టీ ఇంచార్జ్ సూర్యచంద్ర...





**నాతవరం పెన్ పవర్ (జనవరి 02):** విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి, అనకాపల్లి జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంలో మాకిరెడ్డి చంటిబాబు ఆధ్వర్యంలో గురువారం నాతవరం మండలం చెర్లోపాలెం రామాలయం వద్ద ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేవారు. ఈ శిబిరాన్ని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ప్రారంభించారు. ఈ శిబిరంలో కంటి వ్యాధిగ్రస్తులు హాజరై పరీక్షలు నిర్వహించుకున్నారు. అనంతరం అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. గ్రామస్థాయిలో ఇలాంటి శిబిరాన్ని ఏర్పాటు చేసిన చంటిబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పీసా చట్టాన్ని అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు పెడతాం

- భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 2.-** షెడ్యూల్డ్ ప్రాంతంలో పీసా చట్టాన్ని ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు పెడతామని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్, భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అన్నారు. పీసా చట్టం గురించి తెలిసిన వారు పీసా కమిటీలో ఉంటే పీసా చట్టం సక్రమంగా అమలవుతుందని ఆదివాసీ సమాజం ఆశా భావం వ్యక్తం చేస్తుంటే, ఆదివాసేతర పార్టీల కబంధ హస్తాలలో చిక్కి, బానిసత్వం నీడలో ఉన్న కొంతమంది ఆదివాసీలు తమ పార్టీవారు పీసా కమిటీలలో నెగ్గాలని తెగతాపత్రయంపడుతున్నట్లు తెలిసిందని అన్నారు. ఏ పార్టీలోఉన్న,పార్టీలోలేకున్నా, ప్రతి ఆదివాసీలందరూ ఆదివాసీ హక్కులు, చట్టాల గురించి తెలుసు కోవాలని చెప్తున్నప్పటికి ఆదివాసేతర పార్టీల మోజులో పడి తెలుసుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పీసా చట్టం లాంటి ఆదివాసీలకు పవిత్రమైన చట్టంకు కమిటీల ఎంపిక జరుగుతుంటే చట్టాలపై కనీస అవగాహన లేని వారిని పోటీలో పెట్టి గిరిజన ప్రజలకు ప్రలోభాలకు గురి చేసి కమిటీ ఎన్నికల్లో గెలవాలని కొంతమంది రాజకీయ నాయకులు అనుకొంటున్నారని, అంగ బలం, అర్ధ బలంతో గెలిస్తే గెలవచ్చు కానీ భవిష్యత్తులో పీసాచట్టం ప్రకారం గ్రామసభ తీర్మానంతోనే ఆయా గ్రామాలలో పనులు జరగాలి తప్పా, కమిటీలు ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే జైలుకు పోవలసి వస్తుందని హెచ్చరించారు. గతంలో ఎవరూ పట్టించుకోలేదు కనుక ఎదో జరిగిపోయిందని, ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి అలాగే భారత్ ఆదివాసీ పార్టీ రెండు కళ్లతో చూస్తుందని, తేడా వస్తే చట్ట ఉల్లంఘన క్రింద క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి నాయకులు పాడి లోవరాజు,శ్యామల వరలక్ష్మి,మాకాడబూరుగులయ్య, బూరుగుల వెంకట్రావు, రీమెలపాల్ ,లకేరామచంద్రుడు, కోర్రు బాబురావు, లోత పద్మ శ్రీను, అశోక్ లాల్, వంజరి శంకురమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన గర్జన మహాసభను విజయవంతం చేయండి-ఒమ్మి నర్సింగరావు యాదవ్



**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 02) :**
నర్సీపట్నం కొత్తవీధిలో సర్వసిద్ది నాగేశ్వరరావు అనే వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన పాఠకులకు విధితమే. బాధిత కుటుంబానికి అండగా నిలబడాలనే ఉద్దేశంతో యాదవ సంఘం, బహుజన రక్షణ పోరాట సమితి ఆధ్వర్యంలో కొంత నగదును సేకరించి ఇవ్వడానికి సన్నద్ధమవుతున్నామని, ఈనెల 5వ తేదీ ఆదివారం శ్రీకన్య కూడలి నుంచి అబీద్ సెంటర్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించి సిటీక్లబ్ ఆవరణలో జరిగే సమావేశానికి నాలుగు మండలాల నుంచి సంఘటితంగా హాజరుకావాలని బహుజన రక్షణ పోరాట సమితి పెద్దలు ఒమ్మి నరసింగరావు యాదవ్ ( వంశీ మాస్టర్ ) పిలుపునిచ్చారు. ఉదయం 10 గంటలకి ర్యాలీ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈ ర్యాలీకి అధిక సంఖ్యలో బహుజనులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశానికి భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రరావుయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, ఎలమంచిలి, చోడవరం, తదితర ప్రాంతాల నుంచి యాదవ సంఘము పెద్దలు, బహుజన నాయకులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఇకపై ఎవరికి ఎటువంటి సమస్యలు ఎదురైనా సంఘటితంగా పోరాడి సాధించుకుందామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిల్లా వెంకటేశ్వరరావు యాదవ్, ఒమ్మి నూకరాజు యాదవ్, సీతన్న అగ్రహారం గ్రామానికి చెందిన పల్లా కృష్ణ (బుజ్జి) యాదవ్, నమ్మి రాజబాబు, బీసీవై పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జోగా చంద్రమౌళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు చింతపల్లి మండల వైస్సార్సీపీ నాయకులు అభినందనల వెల్లువ



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 2:-** పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా పాడేరు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యుడు విశ్వేశ్వర రాజన్న మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసిన మాజీ రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు. నూతన సంవత్సర శుభ సందర్భంగా పది కాలాలపాటు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతూ గిరిజన ప్రాంత ప్రజలఆలోచనలకుఅనుగుణంగా పనిచేయాలని, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ప్రజలకు సేవ చేస్తూ ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాలలోని వివిధ సమస్యలపై ఆయనతో చర్చించారు. ముఖ్యంగా మన్యంలో వైకాపా పార్టీ బలోపేతానికి అవసరమైన, సలహాలు సూచనలతో పాటు వైకాపా పార్టీ పూర్వ వైభవానికి అనుసరించే విధివిధానాలపై చర్చించారు. ఈ అభినందనకార్యక్రమంలో పాడేరు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిదరి రాంబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ వనపల కాసులమ్మ ఆధ్వర్యంలో గ్రామసభ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జనవరి2:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచులా పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ వనపలకాసులమ్మ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో నిర్వహించినటువంటి అభివృద్ధి, చేయాల్సిన పనులను గురించి, పంచాయతీ అభివృద్ధిని గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లంగి శ్రీధర్, వార్డు సభ్యులు కొర్ర రఘునాథ్,గంగరాజు, వంతల చిలకమ్మా, మర్రి ఝాన్సీ,కే. తెల్లన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పి.కొండలరావు, వైసిపి నాయకులు వనపల రాజేష్, లొంజ గణపతి, నడిపి పడాల్, కె.చిట్టిబాబు,పి.గంగరాజు, కూటమి నాయకులు ఎం. భూపతి,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రక్షకబటుల ఉద్యోగ నియామకప్రక్రియ




- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 2.** :స్టైఫెండరీ మహిళా పోలీసు కానిస్టేబులు ఉద్యో గ నియామకాలకు సంబంధించి ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు జనవరి 3, 4 మరియు 6 తేదీల్లో పి.ఎం.టి.మరియు పి. ఈ.టి. పరీక్షల ప్రక్రియ నిర్వహిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 2న తెలిపారు.

జనవరి 2న నిర్వహించిన 3వ రోజు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలకు 600 మంది అభ్య ర్థులు హాజరుకావాల్సి ఉండగా, 341 అభ్యర్థు లు మాత్రమే పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలకు హాజరయ్యారన్నారు.నియామకాల ప్రక్రియ వేకువ జామున 5గంటల నుండే ప్రారం భం కావడం, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించ డంతో,పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలు సకాలంలో పూర్తయ్యాయన్నారు. పోలీసు నియామకాల ప్రక్రియను జిల్లా ఎస్పీ వకుల్ జిం దల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత స్వయంగా పర్యవేక్షించారు.మహిళా అభ్యర్థులకు జనవరి 3, 4 మరియు 6వ తేదీల్లో మూడు రోజులపా టు పోలీసు పరేడ్ గ్రౌండులో పి.ఎం.టి.మరియు



పి.ఈ.టి. పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. మహిళా అభ్యర్థులకు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలను నిర్వహణను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా మహిళా పోలీసు సిబ్బందిని నియమించామన్నారు. మహిళా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ విధులు నిర్వహించే మహిళా సిబ్బంది, అధికారులు నిర్వహించా ల్సిన విధులు గురించి ఇప్పటికే దిశా నిర్దేశం చేసామన్నారు.అభ్యర్థులకు ముందుగా హాల్ టిక్కెట్స్ ను పరిశీలించి, పోలీసు పరేడ్ గ్రౌండు లోకి అనుమతించారు. అనంతరం,అభ్యర్థుల విద్యార్హతలు, రిజర్వేషన్లు, వయస్సు నిర్ధారించే ధృవ పత్రాలను పరిశీలించి, అన్ని సర్టిఫికేట్స్ సక్రమంగా ఉన్న అభ్యర్థులకు మాత్రమే బయో మెట్రిక్ తీసుకొని, పి.ఎం.టి. పరీక్షలకు అనుమ తించామన్నారు. ఆధునిక సాంకేతిక నైపుణ్యం కలిగిన డిజిటల్ ఇక్విప్ మెంట్స్ వినియోగించి, అభ్యర్థుల ఎత్తు, ఛాతీ విస్తీర్ణం కొలతలు నిర్వ హించి, అర్హత సాధించిన అభ్యర్థులకు పి.ఈ.టి. పరీక్షలను అనుమతించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

ఈ నియామక ప్రక్రియలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వ రరావు, డిఎస్పీలు యూనివర్స్, ఎం.వీరకుమా ర్, ఎస్.బాపూజీ, టి.ఎన్.శ్రీనివాసరావు, కే. థామస్ రెడ్డి, ఎఓ పి.శ్రీనివాసరావు, పలువురు

పలువురు సిఐలు, ఆర్ఐలు, ఎస్.ఐ.లు, ఆర్. ఎస్ ఐలు, పీఈటీలు మరియు ఇతర పోలీసు అధికారులు, పోలీసు కార్యాలయఉద్యోగులు పాల్గొని, ఎంపిక ప్రక్రియ సజావుగా జరిగే విధం గా విధులు నిర్వహించారు.





# పెసా కమిటీ ఉపాధ్యక్షుడు,కార్యదర్శి పదవులకు ఎన్నికలకు అదివాసులందరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- షెడ్యూల్డ్ ప్రాంతాన్ని సంరక్షించేలా సరైన వ్యక్తులను పార్టీలకతీతంగా ఎన్నుకోవాలి
- మన్యపుత్ర యువజన సంఘ అధ్యక్షుడు సోమేశ్ కుమార్



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జనవరి 2:**ఆదివాసుల స్వయం పాలన,సాధికారత సాధించేందుకు రూపొందించిన పెసా కమిటీ ఉపాధ్యక్షుడు మరియు కార్యదర్శి పదవులకు ఎన్నికలకు అదివాసులందరు తప్పని సరిగా హాజరై ఓటుని సద్వినియోగం చేసుకోవాలని, మరియు షెడ్యూల్డ్ ప్రాంతాన్ని సంరక్షించే సరైన వ్యక్తులను పార్టీలకతీతంగా ఎన్నుకోవాలని మన్యపుత్ర యువజన సంఘ అధ్యక్షుడు సోమేశ్ కుమార్ (ఉప సర్పంచ్) ప్రజలకు పిలుపునిచ్చారు.ఆదివాసుల స్వయం పాలన,సాధికారత సాధించేందుకు రూపొందించిన షెడ్యూల్డ్ ప్రాంత పంచాయతీరాజ్ చట్టం (పెసా యాక్ట్) ను ఆదివాసులందరూ అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరం అన్నారు.షెడ్యూల్డ్ ప్రాంతంలో గ్రామసభలకు విస్తృతాధికారాలు పెసా యాక్ట్ ద్వారా కల్పించడం జరిగింది. ఆదివాసి ప్రాంతాల్లో గ్రామాల పునర్వ్యవస్థీకరణ,వారి సాంప్రదాయక ఆచార సంస్కృతిక,సామాజిక వనరులు కాపాడుట మరియు పరిరక్షణ,సహజ వనరుల నిర్వహణ,నియంత్రణాధికారం,అభివృద్ధి ప్రాజెక్టుల కోసం భూమి సేకరణ, పేదరిక నిర్మూలన ఉపాధి హామీ పథకాల పనులు,లబ్ధిదారులను గుర్తించడం,ఎంపిక చేయడం, చిన్న తరహా అటవీ ఉత్పత్తులపై యజమాన్య హక్కు,చట్ట విరుద్ధంగా అన్యాక్రాంతం అయిన ఆదివాసుల భూమిని తిరిగి అప్పగించే అధికారం, మద్యపాన నిషేధం, అమ్మకాలపై నిర్ణయ అధికారం,వివాదాలు పరిష్కరించుకునే అధికారం, చిన్నతరహా నీటి వనరుల నిర్వహణ,లఘు ఖనిజాల తవ్వకాలకు లైసెన్సులు రాయితీలు మంజూరు చేసే అధికారం,గ్రామసంతలను నిర్వహణ,గిరిజన సబ్ ప్లాన్ అమలు వంటి తదితర విషయాల్లో గ్రామ పంచాయతీలకు పెసా చట్టం అధికారాల ప్రకారం గ్రామసభలలో చర్చించి తగువిధంగా నిర్ణయం తీసుకొని అమలు చేసే అధికారం షెడ్యూల్డ్ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసులకు స్వయం పరిపాలన అధికారం పెసా యాక్టు కల్పించింది. కనుక 3/1/2025 నుండి 7/1/2025 వరకు జరిగే పెసా గ్రామసభ ఎన్నికలకు అదివాసులందరు తప్పని సరిగా హాజరై నిష్పక్షపాతంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోని ఆదివాసుల స్వయం పాలన సాగించుకునే దిశలో నడవాలని ప్రజలను కోరారు. పెసా కమిటీ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా,మండల స్థాయి,పంచాయతీ స్థాయి అధికారులకు కోరుతున్నాను అని అన్నారు.

# మున్సిపల్ కమిషనర్ పై ఫిర్యాదు చేసిన చైర్ పర్సన్

**-చట్టం విరుద్ధంగా సభ నిర్వహించారంటున్న చైర్ పర్సన్**
**-తన స్థానాన్ని అగౌరపరిచార అంటూ ఆరోపణ**

**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 02) :**నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ సురేంద్ర ప్రవర్తనపై మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు ఆమె మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తన స్థానాన్ని అగౌరవపరుస్తూ, ప్రోటోకాల్ ఉల్లంఘించి, తన ఇష్టారాజ్యంగా డిసెంబర్ 31న కౌన్సిల్ మీటింగ్ నిర్వహించారని, కమిషనర్ ఒంటెద్దు పోకడలపై కలెక్టర్కు ఫిర్యాదు చేశానన్నారు. తొలుత బడ్జెట్ సమావేశానికి కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వడం వాస్తవమే కానీ, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప దినాలు జరుగుతున్నందున సమావేశం వాయిదా వేద్దామని, ఇదే మనం ఆ ఆర్థికవేత్తకు ఇచ్చే ఘననివాళి అని కమిషనర్ కు లేక పంపానన్నారు. అయితే ఈ లేఖపై ఎలాంటి నిర్ణయం గానీ, సమాచారం గానీ ఇవ్వకుండా, 10 గంటల ప్రాంతంలో ఎమ్మెల్యే అయ్యన్నపాత్రుడు ఎక్స్ అఫిషియో మెంబర్గా ప్రమాణ స్వీకారం చేయనున్నారని, మీరు రావాలని సమాచారం తెలిపారని అన్నారు. చైర్ పర్సన్ గా నాకు గాని, కౌన్సిల్ సభ్యులు గానీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎక్స్ అఫిషియో మెంబర్ ప్రమాణస్వీకారం తేదీని ఎలా నిర్ణయిస్తారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. తాను దళిత మహిళను కాబట్టే నా హెూదాకు గాని, నాకు గాని విలువ లేకుండా సొంత నిర్ణయాలతో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కౌన్సిల్ సమావేశంలో కూడా సభాధ్యక్షులు స్థానంలో తాను గాని, వేరొకరిని గాని నియమించకుండా సమావేశం నిర్వహించడమే కాకుండా, కమిషనర్ ఒక కార్యకర్తల వ్యవహరించారని ఆరోపించారు. ఇతని ప్రవర్తన పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. కలెక్టర్ సూచన మేరకు పిర్యాదును డిఆర్వో సత్యన్నారాయణకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, కో ఆప్షన్ సభ్యురాలు షేక్ రోజా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏకా శివప్రసాద్, తమరాన శ్రీనివాసరావు, కర్రి శ్రీనివాసరావు, బేతిరెడ్డి విజయ్ కుమార్, దాడి బుజ్జి, యాదగిరి శేషులు పాల్గొన్నారు.



# సప్పర్ల - దుర్గం గొల్లపల్లి రహదారి నిర్మాణం వేగవంతం చేయండి





● జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సప్పర్ల నుండి అమ్మవారి దారకొండ మీదుగా దుర్గం గొల్లపల్లి వరకు నిర్మిస్తున్న రహదారి నిర్మాణం పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం గూడెం కొత్తవీధి మండలం సప్పర్ల, దారకొండ, చట్రాపల్లి తదితర గ్రామాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి నిర్మాణం పూర్తయితే పలు గ్రామాలకు రవాణా సౌకర్యం కలుగుతుందని రహదారుల నిర్మాణం పూర్తిచేసి ఆయా గ్రామాల ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. గాలికొండ పంచాయితీ సపర్ల గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడి ఆయా గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో త్రాగునీటి సమస్య ఉందని గుర్తించిన కలెక్టర్ త్రాగునీటి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా చట్రాపల్లి సందర్శనలో గ్రామస్తులు మాట్లాడుతూ ఇప్పటికీ కొండచరియలు విరిగి పడతాయని భయంతో ఉన్నామని వీలైనంత త్వరగా సురక్షిత ప్రాంతంలో గృహాలు నిర్మించి అందజేయాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ అందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. అదేవిధంగా సపర్ల ఆరోగ్య కేంద్రాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,కాఫీ పల్పింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ పర్యటనలో గూడెం కొత్త వీధి తహసీల్దార్ రామకృష్ణ,ఎంపీడీవో ఉమామహేశ్వరరావు,పిఐయు ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అప్పల సూరి, గ్రామ సర్పంచ్ బుజ్జి బాబు, ఎంపీటీసీ బుజ్జిబాబు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# విశాఖలో అతిపెద్ద సరికొత్త షోరూమ్‌కు శుభారంభం చేసిన ఆర్.ఎస్.బ్రదర్స్




షోరూమ్‌ను ప్రారంభిస్తున్న ప్రముఖ సినీనటి కుమారి మీనాక్షి చౌదరి మరియు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. రాజమౌళి





**పెన్ పవర్, జనవరి 2:** వర్తక, వాణిజ్యాలలో సుదూర దృష్టి కలిగిన పి.వెంకటేశ్వర్లు, ఎస్.రాజమౌళి,టి.ప్రసాదరావు, దివంగత పి.సత్యనారాయణ క్రియాశీలక సార థ్యంలో, షాపింగ్‌ప్రియుల సంతోషదాయక గమ్యమైన ఆర్.ఎస్.బ్రదర్స్ విశాఖపట్నంలో అతిపెద్ద షోరూమ్‌ను జగదాంబ సెంటర్‌లో జనవరి 2న సగర్వంగా శుభారంభం చేసింది. సాగర తీరంలో షాపింగ్ అనుభవాన్ని అందించే ఈ సరికొత్త షోరూమ్– అటు సంప్రదాయ వస్త్ర ప్రియుల్ని, ఇటు అధునాతన జీవనశ్కెలిని అభి మానించే వారిని సమానంగా ఆకర్షించే స్థాయి లో రూపుదిద్దుకోవటం విశేషం.వంశీకృష్ణ శ్రీనివా స్,,ఎమ్మెల్యే విశాఖ దక్షిణం, విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యే, ఉత్తర విశాఖపట్నం బండారు సత్య నారాయణ మూర్తి ఎమ్మెల్యే, మాడుగుల ము ఖ్య అతిథులుగా విచ్చేసి ఆర్.ఎస్.బ్రదర్స్ షో రూమ్‌కు శు భారంభం చేశారుప్రముఖ సినీతార మీనాక్షి చౌదరి ఈ షోరూమ్‌కు శుభారంభం చేశారు. కొత్త సంవత్సరంలో సరికొత్త షాపింగ్ అనుభవాన్ని అందించే ఈ షోరూమ్‌లోని వైవి ధ్యభరిత వస్త్రశ్రేణి చూసి తనకు ఆనందం, ఆశ్చర్యం ఒకేసారి కలిగాయని మీనాక్షి చౌదరి అన్నారు. నేత్రపర్వంగా జరిగిన వేడుకలో మీ నాక్షి చౌదరి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, “ఆర్.ఎస్.బ్రదర్స్ ఒక విశ్వసనీయమైన బ్రాండ్ గా తెలుగువారు ఏకగ్రీవంగా ఆమోదించారు. అందుబాటు ధరల్లో అత్యంత నాణ్యమైన వ స్త్రాలకు పెట్టింది పేరుగా రెండు తెలుగు రాష్ట్రా ల వస్త్రప్రియులు ముక్తకంఠంతో ఆమోద ముద్ర వేశారు. విశాఖవాసుల అభిమాన షోరూమ్‌గా ఇది త్వరలోనే ఆదరణ పొందుతుంది. సంక్రాం తి పర్వదినం సందర్భంగా ఈ షోరూమ్ విస్తృత స్థాయిలో అందిస్తున్న ప్రారంభ ఆఫర్లను సద్వి నియోగం చేసుకోవాలని విశాఖ నగరవాసుల్ని ఆహ్వానిస్తున్నాను” అన్నారామె. ఆర్.ఎస్.బ్రద ర్స్ రీటెయిల్ ఇండియా ప్రై.లి. డైరెక్టర్లు పి.వెంకటే శ్వర్లు,ఎస్.రాజమౌళి, టి.ప్రసాదరావు గార్లులి విశాఖ పారంపర్య వైభవంగా ఈ అతిపెద్ద సరికొ త్త షోరూమ్‌ను సమర్పించడం తమకు గర్వకార ణంగా ఉందని హృదయపూర్వక సంతోషాన్ని వ్యక్తం చేశారు. అందుబాటు ధరలలో విశేషమై న నాణ్యత కలిగిన వస్త్రాలను విశాఖ నగరవా సులకు అందించాలన్న దార్శనికత ఈ అతిపెద్ద షోరూమ్ ఆవిష్కరణ ద్వారా నేడు సాకారమైం దని మీడియాను ఉద్దేశించి ప్రసంగించారు. నగరంలోని ప్రముఖ వ్యూహాత్మక ప్రాంతాలలో మరిన్ని షోరూమ్‌లు నెలకొల్పే దిశగా ఏర్పాట్లు జరుగుతు న్నాయని, జగదాంబ సెంటర్ షోరూ మ్‌లోనే రూ.150ల కనిష్ట ధరతోలి ఆరంభించిబీ మహిళలకు, పురుషులకు, పిల్లలకు సరిగ్గా సరిపోయే లక్షలాది వెరైటీలు కలిగిన వైవిధ్యభరి త వస్త్రశ్రేణి ఉందని, అదేవిధంగా సంక్రాంతికి అత్యంత ప్రత్యేకమైన ఆఫర్లను సంస్థ డైరెక్టర్లు వివరించారు.సంస్థ డైరెక్టర్ పి.వెంకటేశ్వర్లులి వివరిస్తూ– నాణ్యతలో అగ్రస్థానానికి చేరినా, కంచిపట్టు, ఫ్యాన్సీ చీరలు, డ్రెస్ మెటీరియల్స్, బ్రాండెడ్ మెన్స్‌వేర్, ఎత్నిక్ వేర్, కిడ్స్ వేర్‌లను పోటీ ధరలకు ఇక్కడ విక్రయిస్తున్నామనీ మరి యు ఈ సంక్రాంతి పర్వదినానికీ, అదేవిధం గా రాబోయే వివాహ వేడుకలకూ సరిపోయే వస్త్రశ్రే ణిని కొనుగోలు చేసేందుకు జగదాంబ సెంటర్‌లో ని అతిపెద్దదైన మా సరికొత్త షోరూమ్‌కు తప్ప కుండా విచ్చేయమని విశాఖపట్నం వస్త్రాభిమా నుల్ని వినయ పూర్వకంగా ఆహ్వానిస్తున్నాన’ చెప్పారు.మరో డైరెక్టర్ శ్రీ ఎస్. రాజమౌళి మా ట్లాడుతూ, “అత్యంత నైపుణ్యంతో రూపొం దించిన విస్తృతశ్రేణికి చెందిన ఫ్యాన్సీ చీరలు, ప్రీమియం స్థాయి బ్రాండెడ్ మెన్స్‌వేర్ విశాఖలో ని అతిపెద్దదైన తమ సరికొత్త షోరూమ్‌లో లభిస్తు న్నాయని, మరియు ప్రారంభోత్సవ సందర్భంగా ఎంపిక చేసిన కలెక్షన్లపై 1o1 ఆఫర్, మరియు 50% వరకు తగ్గింపు అందజేస్తున్నామని, కావున వస్త్రాభిమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని” తెలియజేశారు.

సంస్థ మరో డైరెక్టర్ శ్రీ టి. ప్రసాదరావు జగదాంబ సెంటర్‌లోని తమ సరికొత్త షోరూమ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన విశాఖ వాసులకుహన్ ధన్యవాదాలు తెలియజేశారు. ‘ఇంటింటి షాపింగ్ గమ్యం’ స్థాయికి చేరుకున్న ఆర్.ఎస్.బ్రదర్స్ షోరూమ్‌ను విశాఖ వాసులు ‘కుటుంబ షాపింగ్’ గమ్యంగా ఆశీర్వదించారని, వారి విశాల హృదయానికి తమ కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో నాణ్యతలో రాజీపడని సేవలను అందించగలమని సభాముఖంగా తెలియజేశారు. ప్రారంభ ఆఫర్‌గా అన్నిరకాల సిల్క్‌చీరల పైనా, గార్మెంట్స్ పైనా ‘కాస్ట్–టు–కాస్ట్ విక్రయాల’ ను ప్రకటించామని కూడా చెప్పారు.








# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నాయకుడు వంతల చంటిబాబు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ దొడ్డికొండ గ్రామానికి చెందిన మండల వైసీపీ నాయకులు వంతల చంటిబాబు గురువారం పాడేరు వెళ్లి ఎమ్మెల్యే మత్స్య రాస విశ్వేశ్వర రాజును ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మండల అభివృద్ధికి, పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నివాసం వద్దకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.



అనంతరం అరుకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనూజ రాణి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా కల్చరల్ వింగ్ ఉపాధ్యక్షులు వంతల చంటిబాబు తో పాటు వైసిపి నాయకులు పాతుని లక్ష్మణరావు,రీమల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేసా ఎన్నికలలో ఉపాధ్యక్షులు కార్యదర్శులను ప్రజలు ఎన్నుకోవాలి

సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ



**హుకుంపేట,పెన్ పవర్, జనవరి 2:** జనవరి మూడవ తేదీ 3 వ తేది నుండి 7 వ తేదీ వరకు జరిగే పేసా ఎన్నికలు కు హుకుంపేట గ్రామ పంచాయతీ పరిది లో ఉన్న ఎంపీటీసీ,హుకుంపేట, దాలిగుమ్మడి, డి చింతలవీధి మరియు దిగుడుపుట్టు 4 గ్రామాలలో ఉన్న ప్రజలు, వార్డ్ మెంబెర్స్,ప్రజా ప్రతి నిధులు అందరు పేసా ఎన్నికలు లో హాజరు అయ్యి పేసా ఉప అధ్యక్షులు మరియు కార్యదర్శి ని ఎన్నుకోవాలని హుకుంపేట సర్పంచ్ సమిడ.పూర్ణిమ కోరడం జరిగింది.హుకుంపేట పంచాయతీ లో మొదటి ఎలక్షన్ తేది 03బి01బి2025 అనగా శుక్రవారం హుకుంపేట గ్రామం లో శతకం పట్టు వద్ద రచ్చ బండ వద్ద ఎలక్షన్ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.రెండవ ఎలక్షన్ తేది 03బి01బి2025 అనగా శుక్రవారం డి. చింతలవీధి లో స్కూల్ వద్ద ఎలక్షన్ నిర్వహించడం జరుగుతుంది. మూడవ ఎలక్షన్ తేది 04బి01బి2025 అనగా శనివారం దాలిగుమ్మడి స్కూల్ వద్ద నిర్వహించడం జరుగుతుంది..నాలుగవ ఎలక్షన్ తేది 04బి01బి2025 దిగుడుపుట్టు స్కూల్ వద్ద నిర్వహించడం జరుగుతుంది. కావున ప్రజలు ఈ షెడ్యూల్ను గమనించి పేసా చట్టంపై అవగాహన కలిగిన వారిని ఎన్నుకోవాలని సూచించారు.

# నిమ్మలపాలెం గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ బోయిన కుమారి





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతీ నిమ్మలపాలెం గ్రామంలో స్థానిక సర్పంచ్ దేశగిరి నాగులమ్మ ఆధ్వర్యంలో సుమారు 6 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 150 మీటర్ల సిసి రోడ్డు పనులను ఎంపీపీ బోయిన కుమారి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటించి సిసి రోడ్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోతదేముడు, పంచాయతీ సెక్రెటరీ జ్యోతి రాణి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పావని, మాజీ జెడ్పిటిసి చందర్రావు, వైసిపి నాయకులు ఎం.రాజేశ్వరరావు,డి. శ్రీను బాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ యాజమాన్యం.

- తక్షణమే స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి తల్లిదండ్రుల ప్రజాసంఘాలు మహిళా సంఘాల ప్రజా సంఘాల డిమాండ్.
- మైనర్ బాలికపై అత్యాచార ఘటనకు నిరకరసిస్తూ జి మాడుగుల ఆశ్రమ పాఠశాల ముందు తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు, ప్రజాసంఘాలు ఆందోళన.
- ప్రత్యేకవిచారణ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్.






**పాడేరు, పెన్ పవర్ జనవరి 2.** జిమాడుగుల మైనర్ బాలికపై అత్యాచార ఘటనకు నిరసిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ యజమాన్యం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని, తల్లితండ్రులు,కుటుంబ సభ్యులు,ప్రజాసంఘాలు స్కూలు ముందు ఆందోళన నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ప్రజా సంఘాలు మాట్లాడుతూ విద్యార్థులకు రక్షణగా ఉండవలసిన అధికారుల లే మైనర్ బాలికను చూడకుండా అసత్య ఆరోపణలు చేయటం చాలా దుర్మార్గమని,స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఈ ఘటన జరిగిందని, ఈ విషయంపై అధికారుల చుట్టూ తిరిగిన,తమకు న్యాయం చేసే పరిస్థితిలో అధికారులు లేకపోవడం తల్లితండ్రులుగా మేము ఏం తప్పు చేశామని ,కుటుంబాలు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.తమకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆపే పరిస్థితి లేదని,తల్లిదండ్రులు తేల్చి చెప్పారు. ఈ ఘటనపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం,ఉన్నత అధికారులు ఒక ప్రత్యేకమైన విచారణ కమిటీ ఏర్పాటుచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో ఉద్యమం ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు,మహిళా సంఘం నాయకులు లత కుమారి,కెజియరాని, విమల, రవణమ్మ, గిరిజన సమాఖ్య జిల్లా సహకారదర్శి సభ్యుల సెగ్గే లక్ష్మణ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ. సిహెచ్ మత్య రాజు గోవిందరావు,గోపాల్. తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కు చింతపల్లి ఎంపీపీ, జడ్పిటిసి అభినందనల వెల్లువ



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 2:-** ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర ని జిల్లాపరిషత్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, పుష్ప గుచ్చాలు అందజేసిన చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూషదేవి,జడ్పిటిసి పోతురాజుబాలయ్య ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతూ గిరిజనప్రాంతప్రజలఆలోచనలకుఅనుగుణంగాపనిచేయాలని, రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా ప్రజలకు సేవ చేస్తూ ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం చింతపల్లి మండలం లో ఆయా ప్రాంతాలలోని వివిధ సమస్యలపై చర్చించారు.

ముఖ్యంగా మన్యంలో వైకాపా పార్టీ బలోపేతానికి అవసరమైన, సలహాలు సూచనలతో పాటు వైకాపా పార్టీ ప అనుసరించే విధివిధానాలపై చర్చించారు. ఈ అభినందనకార్యక్రమంలో చింతపల్లి ఎంపీడీవో శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల ఆరో తేదీ జాబ్ మేళా ను సద్వినియోగంచేసుకోండి.

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయభారతి.




**చింతపల్లి పెన్ పవర్ జనవరి 2:-** ఈనెల 6న స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించు జాబ్ మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారతి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఫోక్స్ కాన్, మదర్ సన్ సుమీ సిస్టమ్స్ లిమిటెడ్ కంపెనీలతోపాటు, డేటా ప్రో కంపెనీలు ఈ జాబ్ మేళా కు విచ్చేయు చున్నాయని, ఆ కంపెనీలలో పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమో, ఐటిఐ తదితర విద్యను అభ్యసించిన 19 ఏళ్లు నుండి 32 ఏళ్లలోపు విద్యార్థిని, విద్యార్థులు ఈనెల 5వ తేదీ లోగా కళాశాల పని దినాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళా లో ఎంపికైన అభ్యర్థులకు ఈ కంపెనీలలో శిక్షణ ఇచ్చి, శిక్షణ సమయంలో భోజన, వసతి సౌకర్యంతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచి నెలకు18 వేల రూపాయల వేతనం పొందేలా ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ఇటువంటి సదవకాశాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఈఓ త్రినాధరావుకి, బ్రహ్మకుమారి రామేశ్వరికి..

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వాల్మీకి నాగరాజు





**సింహాచలం, పెన్ పవర్, జనవరి 2 :** నూతన సంవత్సర సందర్భంగా శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం కార్యనిర్వహణాధికారి వి. త్రినాధరావుని మరియు ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరి విశ్వవిద్యాలయ రామేశ్వరి అక్కయ్యని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలను ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు తెలిపారు.

# సేంద్రియ వ్యవసాయం పై నైపుణ్య శిక్షణ.






- చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం.
- డాక్టర్ ఏ అప్పలస్వామి

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 2:-** కేంద్ర వ్యవసాయ శాఖ పథకం కింద సమేతి ఆంధ్ర ప్రదేశ్, విశాఖపట్నం కు చెందిన ఆత్మ వారి సహకారంతో స్థానిక (చింతపల్లి) ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వద్ద సేంద్రియ వ్యవసాయంపై ఆరు రోజుల నైపుణ్య శిక్షణా కార్యక్రమాన్ని ఆ పరిశోధనా స్థానం సహ సంచాలకులు డాక్టర్ ఏ అప్పలస్వామి ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. గ్రామీణ యువతలో వ్యవసాయ, వ్యవసాయానుబంధ రంగాలలో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం వలన వారు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉండి స్వయం ఉపాధి పొందే మార్గాలకు అవకాశం కల్పించడానికి ఈ నైపుణ్య (స్కిల్ ట్రైనింగ్ ఫర్ రూరల్ యూత్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎం శరత్ చంద్ర మాట్లాడుతూ వ్యవసాయం కొరకు తీసుకున్న పంట రుణాలను కేవలం వ్యవసాయం అవసరాల నిమిత్తమే వాడుకొని అధిక దిగుబడులను సాధించి సకాలంలో రుణాలు తిరిగి చెల్లించినట్లయితే వడ్డీ మాఫీ పొందే అవకాశం ఉందని తెలిపారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన వ్యవసాయ విశ్వ విద్యాలయ ఆర్ఇఏసి సభ్యుడు వండలం బాలయ్య మాట్లాడుతూ రసాయన పదార్థాలు వినియోగం చేయకుండా సేంద్రీయ పద్ధతుల ద్వారా లేక ప్రకృతి సేద్య విధానాల ద్వారా నేలతల్లి ఆరోగ్యం కాపాడుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. సేంద్రీయ పద్ధతుల ద్వారా పండించిన పంటలకు అమెజాన్, ఫ్లిప్కార్ట్ వంటి ఆన్ లైన్ మాధ్యమాల ద్వారా మార్కెటింగ్ చేసే అవకాశాన్ని పాడేరు ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ పి బి ప్రదీప్ కుమార్ వివరించారు. అల్లూరి జిల్లాలోని వివిధ మండలాల నుంచి సుమారు 25 మంది ఔత్సాహిక యువతి, యువకులు ఆరు రోజుల నైపుణ్య శిక్షణా కార్యక్రమంలో మెలకువలు నేర్చుకుంటున్నారని పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త, నైపుణ్య శిక్షణ కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ పి బాల హుసేన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ కే బయ్యప్ప రెడ్డి, సందీప్ నాయక్, డాక్టర్ వెంకటేష్ బాబు, జోగారావు, పాలిటెక్నిక్ కాలేజీ సిబ్బంది, గ్రామీణ యువత పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మండల పరిధిలో కిశోరి వికాసం కార్యక్రమం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి2:** అల్లూరి సీతారామరాజు జిల్లా కొత్త వీధి మండలం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశ మందిరం నందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ గూడెం కొత్త వీధి మండల పరిధిలో ప్రాజెక్ట్ స్థాయిలో కిశోరి వికాసం శిక్షణా కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సిడిపిఓ ఏ లక్ష్మీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదట ఎంపీపీ బోయిన కుమారి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు బాలికలు విద్యా,ఆరోగ్యం, పరిశుభ్రత, బాల్య వివాహాలు ఫోక్సొ చట్టం, తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సిడిపిఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న పాఠశాలలు, వసతి గృహాల్లోని చదువుకొని మధ్యలో చదువు మానేసిన బాలురు బాలికలను వేరు వేరుగా కిశోరి సమూహాలుగా ఏర్పాటు చేయాలని, అనగా 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల్లోపు వారిని సమూహాలుగా ఏర్పాటు చేసి విద్య,ఆరోగ్యం, ఋతుపరిశుభ్రత, బాల్యవివాహాల నిరోధక చట్టం, పోక్సో చట్టం, వృత్తి విద్య, స్వీయ సంరక్షణ అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ అంశాలపై ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, జి కే వి ఎస్ ఐ అప్పలసూరి, తదితరులు అవగాహన కల్పించారు. పై అంశాలపై అవగాహన కల్పించటం ఈ కిసోరి వికాసం యొక్క ముఖ్య ఉద్దేశమని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామన్న, జీకే విధి మెడికల్ ఆఫీసర్ అచ్యుత్,ఈవోపిఆర్డి పాపారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు మహిళా పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.





## పెన్ పవర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపిపి బోయినకుమారి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం ఎంపీపీ బోయిన కుమారి ప్రశ్నించటం మన హక్కు నినాదంతో వెలువడుతున్న పెన్ పవర్ పత్రిక యొక్క 2025వ సంవత్సర క్యాలెండర్ ను గురువారం చింతపల్లి లోని తన నివాసం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రశ్నించడం మన హక్కు నినాదంతో ప్రజల సమస్యలను వెలికితీస్తూ, సమస్యలను అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న పెన్ పవర్ పత్రిక ప్రజల అభిమానాన్ని చోరగుందని, ఇప్పటికే ప్రజల మన్ననలు పొందుతున్న పెన్ పవర్ పత్రిక యాజమాన్యానికి, విలేకరులకు అభినందిస్తున్నామని, భవిష్యత్తులో మరింత బాగా ప్రజల పక్షాన నిలబడి మరింత గొప్ప ప్రాచుర్యాన్ని పొందాలని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్ పవర్ పత్రికా విలేఖరి మాదిరి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జీసీసీ గోడౌన్లు,పెట్రోల్ బంక్లు తనిఖీలు రికార్డులు బిల్లులు లేకపోవడంతో ఆగ్రహం,వ్యక్తం చేసిన చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్.








**కాఫీ కొనుగోలు ప్రారంభించిన రాష్ట్ర జీసిసి చైర్మన్ క్రీడారి శ్రవణ్ కుమార్.**

**జి.మాడుగుల పెట్రోల్ బంక్ లో పెట్రోల్ కొట్టిన జిసిసి కీడారి శ్రావణ్ కుమార్.**

**పాడేరు,పెన్ పవర్ జనవరి.2**

అల్లూరి జిల్లా జి.మాడుగుల మండల కేంద్రంలో జీసీసీ గోడౌన్ పెట్రోల్ బంక్ లను రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తనిఖీ చేసారు జీసీసీ గోడౌన్ అక్కడకడ శిధీలా వ్యవస్థలో ఉండటంతో వెంటనే మరమ్మతు చేయడానికి ఎంత ఖర్చు అవుతుందో ఎస్టిమేషన్ వేయాలని డి.ఎం ను ఆదేశించారు అనంతరం పెట్రోల్ బంక్ ను సందర్శించి ప్రయాణికులకు స్వయానా చైర్మన్ పెట్రోల్ వేయటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు అనంతరం రికార్డ్ లను పరిశీలించారు పూర్తి స్థాయిలో రికార్డులు సేల్స్ రిజిస్టార్,బిల్లులు లేకపోవటంతో ఆగ్రహం వ్యక్తం చేసారు హెచ్.బి మిల్స్ టార్బొ ఆయిల్,లాల గోడ, డీజిల్ ఇంజిన్ అయిల్స్ బిల్లులు ఏమని అడగ్గా సిబ్బంది మౌనం వహించారు వెంటనే డి.ఎం ను పిలిచి ఎన్ని సంవత్సరాలు నుండి డి.ఎం గా విధులు నిర్వర్తిస్తున్నారని మండల స్థాయి గోడౌన్స్ తనిఖీ చేయటం లేదని ఘాటుగా జీసీసీ డి.ఎం ను హెచ్చరించారు పెట్రోల్ బంక్ ద్వారా నెలకి కోటి అరవై లక్షలు నుండి కోటి 80 లక్షలు రాబడి వస్తుందని చిన్న చిన్న సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని వెంటనే పెట్రోల్ ట్యాంక్ రిపేరు చేయాలనీ పక్కను చెరువు నుయ్యి ఉండటం వల్ల చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పటికి ఆదాయం వచ్చేలా చూడాలని జీసీసీ సిబ్బంది ని ఆదేశించారు అనంతరం చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఉబ్బలగరువు గ్రామనికి వెళ్లి కాఫి రైతులతో సమావేశమై కాఫీ ధరలను వివరించారు గత ప్రభుత్వంలో జీసీసీ కాఫీ 280 రూపాయలు ఉండేదాని కానీ టీడీపీ కూటమి ప్రభుత్వంలో 320 రూపాయలు కొనుగోలు చేస్తున్నామని అరబిక్ 150ఉన్న దానికి 170 రూపాయలు చేశామని రోబొష్ట 80ఉన్నదానికి 100 రూపాయలు చేశామని రైతులు దళారుల నుండి మోసపోకుండా జీసీసీ సిబ్బంది క్లస్టర్ మీటింగ్ లు పెట్టి రైతులకు అవగాహనా కల్పించాలని ఏపెక్స్ కమిటీ ద్వారా ఇప్పటికే ధరలు పెంచమని అన్నారు మండలం ఉబ్బలగరువు గ్రామంలో జీసీసీ కాఫీ కొనుగోలును రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాడేరు అసెంబ్లీ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి,టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సొమెలి చిట్టీ బాబు,అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు,ఎంపీపీ



కృష్ణ మూర్తి నాయుడు హుకుంపేట మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,వంతలా సర్పంచ్ కొండబాబు, గడుతురు సర్పంచ్ సింహాచలం, మాజీ వైస్ సర్పంచ్ రిమలి కొండబాబు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కిముడు కళ్యాణం,పాడేరు అసెంబ్లీ తెలుగు యువత నాయకులు వంజరి చిరంజీవి, రాష్ట్ర తెలుగు యువత అర్గనైజషన్ సెక్రటరీ కోడా సురేష్ కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు నాగబ్బాయి రెడ్డిబాబు, పిన్నయ్య దొర,గబ్బడా కుమారి,కిడారి భీమ్ బాబు, క్లస్టర్ ఇంచార్జి త్రినాద్, తిరుపతి రావు, మురళి తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## పెదవలసలో పెన్ పవర్ పత్రికను ఆవిష్కరించిన కూటమి ప్రజాప్రతినిధులు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీ కేంద్రంలో ప్రశ్నించడం మన హక్కు నినాదంతో వెలువడుతున్న పెన్ పవర్ పత్రిక యొక్క 2025వ సంవత్సర క్యాలెండర్ కూటమి ప్రజాప్రతినిధులు స్థానిక సర్పంచ్ కృష్ణవంశీ( జనసేన) వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్( టిడిపి), మాజీ పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్ తదితరులు గురువారం క్యాలెండర్ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వసుపరి తిమోతి, లంబసింగి రమేష్, దేశెట్టి రాంబాబు, పీసా కమిటీ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తేచట్టపరమైన చర్యలు.

- వీధి విక్రయదారులు, ఆహార సరఫరాదారులు
- జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారా యణ







**విశక దక్షిణం, పెన్ పవర్ జనవరి 02** :మహ విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో వీధి విక్రయదారులు, ఆహార సరఫరాదారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుం దని జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమ న్నారాయణ పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రధాన వైద్యా ధికారి డాక్టర్ నరేష్ కుమార్ తో కలసి వీధి విక్రయదారులు, పళ్ళు, కూరగాయలు, హోటల్స్, కల్యాణ మండపాలు, క్యాటరింగ్ ఫంక్షన్ హాల్ నిర్వాహకులకు, సరఫరాదారులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధముపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జనవరి ఒకటవ తేదీ నుండి 120 మైక్రాన్ లోపు మందం కలిగిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు నిషేధించడం అయినదని, నగరంలో గల వ్యాపారస్తులు, వీధివిక్రయదారు లు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించరాదని తెలిపారు. అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు విక్రయిం చే పానీయాలు, ఇతర ఆహార పదార్ధాల చట్నీ లు, టీ/కాఫీలు, ప్లాస్టిక్ ప్లేట్లు, కప్పులు, గ్లాసు లు, కవర్లు లో సరఫరా చేయరాదని, వినియో గించరాదని, అలాగే కొనుగోలుదారులు కవర్లు అడిగినప్పటికీ ఇవ్వరాదని ప్రతి దుకాణం ముం దు "సే నో టు ప్లాస్టిక్" అనే బోర్డు ప్రదర్శించాల న్నారు. ప్రస్తుతం మార్కెట్లో ప్రత్యమ్నాయ వస్తువులు విరివిగా దొరుకుతున్నాయని, బయోడి గ్రేడ్బుల్ కవర్లు చాలా ఉన్నాయని వాటిని విక్ర యించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా వ్యా పారాలు జరుపుకోవాలన్నారు. పర్యావరణ హితమైన వస్తువులు వినియోగించడం ద్వారా ఆయా సరఫరాదారులను ఆర్థికంగా బలోపేతం చేయాలని సూచించారు. చాలావరకు వ్యాపా రుల నుండి కవర్లు,టీలు తెచ్చుకొని టీ కప్పు లలో పోసి తాగుతున్నారని, అది కవర్లలో పోసి న వెంటనే కవర్లలోని వేడి వలన కెమికల్ వెంట నే టీలో కలుస్తుందని, తద్వారా కేన్సర్ వ్యాధు లు సంభవిస్తాయన్నారు. అవి విషపూరితము చెంది ప్రాణాలకు హాని ఏర్పడుతుందని తెలిపా రు. కళ్యాణ మండపాలు, ఫంక్షన్ హాల్స్ వద్ద విందు, వినోదాలు జరుపుకునే వారికి పూర్తిగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధపరమైన వస్తువు లు వాడరాదని తెలియపరచాలని, అలా కాకుండా విందు, వినోదాలు చేసుకునేవారు నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే 100% బాధ్యత యాజమాన్యమే వహించాలన్నారు. విందు, వినోదాలు కార్యక్రమాలు కళ్యాణమండపాలు ఫంక్షన్ హాల్లో బుక్ చేసుకునేవారి వివరాలు ముందుగా జీవీఎంసీ అధికారులకు నిర్వాహకు లు తెలియపరచాలన్నారు. తోపుడు బండ్ల పై పళ్ళు, కాయగూరలు వ్యాపారస్తులు అధికంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడుతున్నారని, వినియోగదారులకు సంచులు తెచ్చుకోవాలని సూచించాలని తెలిపారు జీవీఎంసీ అధికారులు నిత్యం పరికరాలతో తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. ప్లాస్టిక్ రహిత నగరంగా ఈ విశాఖ ను అభివృద్ధి చేయడమే జీవీఎంసీ ధ్యేయమని తెలిపారు. అనంతరం సమావేశానికి హాజరైన పలువురు ఆహార సరఫరాదారులు, విందు, వినోద కార్యాక్రమాల నిర్వాహకులు తెలిపిన పలు సందేశాలను అదనపు కమీషనరు నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సహాయక వైద్యాధి కారులు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారి ఉత్తరద్వార దర్శనానికి భారీ ఏర్పాట్లు





- సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా దర్శనాలు
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఈవో

**సింహాచలం, పెన్ పవర్, జనవరి 2 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో 2025 జనవరి 10న శ్రీ స్వామివారి ఉత్తరద్వార దర్శనము కొరకు దేవస్థానం యంత్రాంగం భారీగా ఏర్పాట్లు చేస్తోందని దేవస్థానం ఈవో వి.త్రినాధరావు కొండ దిగువునున్న అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ స్వామివారి ఉత్తరద్వార దర్శనం, ఉత్సవాన్ని పురష్కరించుకొని దేవస్థానం అధికారులు, పోలీసు అధికారుల సమన్వయంతో సింహగిరిపై ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు మరియు భక్తులకు ఎటువంటి ఆసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నారన్నారు. వీరితో పాటు జి.వి.ఎమ్.సి. మెడికల్ అండ్ హెల్త్, ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్., ఫైర్ సర్వీస్, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. మొదలగు ప్రభుత్వ శాఖలు మరియు పలు స్వచ్ఛంద సేవా సంస్థల సహాయ సహకారములతో ఈ పర్వదినాన్ని భక్త జన రంజకముగా జరపడానికి కార్యాచరణను రూపొందించడం జరిగిందన్నారు. క్యూలైన్లు, చలువ పందిర్లు, సింహగిరి మరింత శోభ సంతరించుకొనుటకు విద్యుత్ దీపాలంకరణల ఏర్పాట్లు చేయనున్నారని, ముఖ్యంగా సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా శ్రీస్వామివారి ఉత్తర ద్వార దర్శనం కల్పించడానికి దేవస్థానం వారు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ముఖ్యంగా ప్రతి భక్తుడూ, క్యూలైన్లో నడుస్తూనే కనీసం 15 నిమిషముల పాటు స్వామి, అమ్మవార్లను కనులారా వీక్షిస్తూ ఉత్తర ద్వార దర్శనం చేసుకొనే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రొటోకాల్ పరిధిలోనికి వచ్చే వి.ఐ.పి.ల కోసం ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేయనున్నారని, అయితే అట్టి గ్యాలరీ లోనికి ప్రొటోకాల్ వి.ఐ.పి.లతో పాటు కేవలము వారి కుటుంబసభ్యులను మాత్రమే అనుమతించనున్నారు. ప్రధాన రాజగోపురం, ఉత్తర రాజగోపురం మరియు ప్రధాన దేవాలయం ప్రత్యేక పుష్పాలంకరణలతో, విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించబడతాయన్నారు.

జనవరి 10న శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భముగా శ్రీ స్వామివారి దేవాలయము నందు జరుగు వైదిక కార్యక్రమములు తెల్లవారురఝామున గం. ఒంటిగంట నుండి గం.4.00 వరకు సుప్రభాతం, ఆరాధనసేవ తెల్లవారురఝామున గం.3.30 నిల నుండి గం.4.15 నిల వరకు అయ్యవారిసేవ, తెల్లవారు ఝామున గం.4.15 నిల నుండి గం.4.30 నిల వరకు ప్రధాన దేవాలయము నందు గల ఉత్తరద్వారం నందు అనువంశీక ధర్మకర్త వారి పూజ ఇతర వైదిక పరమైన కార్యక్రమములు నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం గం.5.00ల నుండి గం.10.30నిల వరకు ఉత్తర రాజగోపురం నందు భక్తులకు ఉత్తరద్వార దర్శనములు లభించును. ఉదయం గం.10.30 ని ముల నుండి గం.11.30 నిల వరకు గ్రామ తిరువీది, మధ్యాహ్నం గం.2.00 ల నుండి సా.గం.4.00 ల వరకు మహానివేదన, పవళింపు. మధ్యాహ్నం గం.2.00ల నుండి సా.గం..4.00ల వరకు భక్తులకు దర్శనములు నిలిపివేస్తారన్నారు. సాయంత్రం గం.4.00ల నుండి గం.7.00ల వరకు శ్రీస్వామివారి దర్శనములు లభించును. రాత్రి గం.7.00లకు నుండి ఆరాధన సేవ, గం.7.00 లకు నుండి ఆరాధన సేవ, రాత్రి గం.7.00 ల తరువాత భక్తులకు శ్రీస్వామివారి దర్శనములు లభించవు. ఈరోజు నిత్య కళ్యాణముతో సహా అన్ని ఆర్జిత సేవలు రద్దు చేయబడును.

అంతేకాకుండా జనవరి 9వ తేదీన సా.గం.6.00 లకు శ్రీస్వామివారి దర్శనములు నిలుపుదల చేయబడును. ఆరోజు రాత్రి గం.7.00లకు జరుగు ఆరాధనం టిక్కెట్లు రద్దు చేయబడును. ఈరోజు నిత్యకళ్యాణముతో సహా అన్ని ఆర్జిత సేవలు రద్దు చేయబడును.

సాంస్కృతిక కార్యక్రమములు:

వైకుంఠ ఏకాదశి సందర్భముగా సింహగిరిపై ఉదయం గం.4.00ల నుండి ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమములను ఏర్పాటు చేయడమైనది. ముక్కోటి ఏకాదశి రోజున అంతరాలయం పూజలు ఉండవు. మరియు అంతరాలయం లోనికి ప్రొటోకాల్ పరిధి లోనికి వచ్చు ముఖ్య అతిధులను తప్ప ఎవ్వరిని అనుమతించరు.

**ఉచిత ప్రసాద వితరణ:**

ముక్కోటి ఏకాదశి రోజున ఉదయం నుండి మద్యాహ్నం వరకు భక్తులకు ఉచిత ప్రసాదంగా పొంగలిని దేవాలయ ప్రాకారం లోపలే భక్తులకు వితరణ చేయబడును. మరియు అన్నప్రసాద విభాగము నందు భక్తులకు పొంగలి, పులుసు అన్నప్రసాదముగా ఇవ్వబడును.

**మెడికల్ క్యాంపు:**

ముక్కోటి ఏకాదశికి విచ్చేయు భక్తుల సౌకర్యార్థం కొండపైన వివిధ ప్రదేశములలో మందులు, వైద్య సిబ్బందితో మెడికల్ క్యాంప్లు ఏర్పాటు చేయబడును.

**రవాణా సదుపాయం:**

తొమ్మిదో తేది సాయంత్రం గం.7.00ల వరకు మాత్రమే భక్తులకు శ్రీస్వామివారి దర్శనములు లభించును. గం.7.00ల తరువాత భక్తులకు దర్శనములు లభించవు. ఆరోజు సాయంత్రం గం.6.00ల వరకు మాత్రమే బస్సులను మరియు ఇతర వాహనములను కొండపైకి అనుమతించుట జరుగును. పదో తేదీన ముక్కోటి ఏకాదశి రోజున దేవస్థానం బస్సులతో పాటు ప్రత్యేకముగా ఏపీఎస్ఆర్టీసీ వారిచే కలిసి ఏర్పాటు చేసిన ఆర్.టి.సి.బస్సులు కూడా తెల్లవారురఝామున గం.4.00ల నుండి మాత్రమే కొండపైకి అనుమతించబడును. కావున భక్తులు గమనించ ప్రార్ధన. ఉత్తర ద్వార దర్శనం కొరకు ఉద్దేశించబడిన రూ.5 వందల ప్రత్యేక టిక్కెట్లు పదో తేదీన ఉదయం గం.5.00ల నుండి ఉదయం గం.10.30ల వరకు కొండపై టిక్కెట్టు కౌంటరు (పాత పి.ఆర్.ఒ ఆఫీస్) నందు విక్రయించబడును. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురష్కరించుకొని సింహగిరిపై శ్రీస్వామి వారి దర్శనానికి వేలాది మంది భక్తులు వచ్చే అవకాశమున్న రీత్యా వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయముతోను మరియు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల సహకారముతోను సదరు ముక్కోటి ఏకాదశి ఉత్సవము జయప్రదముగా నిర్వహించుటకు అవసరమైన చర్యలు తీసుకొనబడుచున్నవి. కావున భక్తులు అందరూ విచ్చేసి ఉత్తరద్వార దర్శనం చేసుకొని శ్రీస్వామివారిని దర్శించి, తరించవలసినదిగా కోరడమైనది. కావున పైన తెలియబరచిన వివరముల ప్రకారం సదరు విషయములు మీ యొక్క ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా భక్తులందరకు తెలియజేయవలసినదిగా కోరడమైనది. ఈ సమావేశంలో ఏఈఓలు నక్క ఆనంద్ కుమార్, రాంబాబు, సూపర్ డిన్నెంట్ సూపర్డెంట్ సి వి వి పద్మనాభ రాజు పాల్గొన్నారు.

## సర్పంచ్ కృష్ణవంశీ సారధ్యంలో గ్రామసభ







**లెటర్ రైటు తవ్వకాలకు ప్రోత్సహించరాదన్న వార్డు సభ్యులు**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 2 :** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ కృష్ణవంశీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో చేపడుతున్నటువంటి వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాట్లాడుతూ పెదవలస పంచాయతీ పరిధిలో గల చాపరతిపాలెంలో లెట రైట్ తవ్వకాలకు నాయకులు, ప్రజలు ప్రోత్సహించరాదని, లెటరైట్ తవ్వకాల వలన పర్యావరణం కలుషితమై, భూమి గుల్లబారి భారీ వర్షాలు వస్తే గ్రామానికి ప్రమాదం పొంచి ఉంది అని అన్నారు. అలాగే వివిధ సమస్యలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, పిసా కమిటీ కొర్ర బాలయ్య, జనసేన పార్టీ నాయకులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, వార్డు సభ్యులు ఆనంద్, దేశెట్టి రాంబాబు, వైసిపి నాయకులు తిమోతి, లంబసింగి రమేష్, గ్రామ పెద్దలు కంకిపాటి గిరిబాబు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు







**గోపాలపట్నం, పెన్ పవర్, జనవరి 2 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సెలబ్రేషన్లు ప్రభుత్వ విప్, పశ్చిమ శాసనసభ్యులు గణబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ చర్చ్ పాస్టర్స్, సహోదర, సహోదరిలకు, సంఘ కాపరులకు అందరికీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించి, ప్రేమ విందు ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే గణబాబు చర్చ్ పాస్టర్స్, సహోదర, సహోదరిలకు క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చర్చ్ పాస్టర్స్ కీర్తనలు పాడి, వాక్యాలు తెలిపి, పార్ధనలు చేశారు. ఈ వేడుకలో క్రైస్తవ పాస్టర్స్ మరియు సోదరులు సంఘ కాపరులు శ్రీ కుమార్, శరత్ చంద్ర, ఐజేయం ఫెలోషిప్, స్పిరిట్ ఆఫ్ యూరిటీ సంఘ సభ్యులు పాల్గున్నారు.

## కార్పొరేటర్ బొమ్మిడి రమణకు శుభాకాంక్షలు తెలిపిన సెంటానస్ ప్రిన్సిపాల్





**పెన్ పవర్, జనవరి 2 :** జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణని సెంటానస్ ప్రిన్సిపాల్ మరియు వార్డ్ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఎ.బి బర్ధన్ కు విప్లవ జోహార్లు



**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 2 :** భారత కమ్యునిస్టు పార్టీ, సిపిఐ మాజి జాతీయ ప్రధాన కార్యదర్శి అర్ధేందు భూషణ్ బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా పెందుర్తి, సుజాతనగర్, బర్ధన్ నగర్ కాలనీ, ఆయన చిత్ర పటానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ ఘన నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లడుతూ ఆయన ఉద్యమాలు, పోరాటాలు, ప్రజా సేవకు ప్రతీకగా ఇక్కడ బర్ధన్ నగర్ కాలనీ ఏర్పాటు చేసుకోవటం మనందరికి గర్వకారణమని కొనియాడారు. కాలనీ వాసులకు ఆయన పోరాట పటిమ, పార్టీకి అందించిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు వై రాంబాబు, కాలనీ పార్టీ కార్యదర్శి అన్నపూర్ణ, పార్టీ సభ్యులు అరుణ, పరశురామ్, మిన్నారవు, అనురాధ, దుర్గారావు, తాతారావు, స్థానిక ప్రజలు పలువురు నివాళులర్పించారు.

# రాజానగరం నియోజకవర్గంలో అభివృద్ధి నిల్..అవినీతి ఫుల్



● మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**సీతానగరం, పెన్ పవర్, జనవరి:2**రాజానగరం నియోజక వర్గంలో కూటమి ప్రభుత్వ పాలనలో ఎక్కడచూసిన అభివృద్ధి నిల్,అవినీతి ఫుల్ అని మనకు స్పష్టంగా కనబడుతుందన్నారు, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజానగరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ

గత వైసిపి పాలనలో అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి కోట్లాది రూపాయలు నియోజక వర్గ అభివృద్ధి కోసం మంజూరు చేయించడం జరిగిందని అందులో కొన్ని పనులు పూర్తయితే మరికొన్ని పనులు టెండర్ల పిలిచి మొదలు పెడితే అధికారంలోకి వచ్చిన కూటమిప్రభుత్వం ఏడు నెలల కాలంలో వాటికి సంబంధించిన పనుల విషయంలో అంగుళం కూడా ముందుకు సాగలేదన్నారు..

గతంలో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం నేడు అధికారంలో కూటమి ప్రభుత్వం ఈ నియోజకవర్గంలో అవినీతి విషయంలో పోటీ పడుతుందేమోనన్న సందేహం కలుగుతుం దన్నారు.సీతానగరం మండలంలో జరుగుతున్న ఇసుక దోపిడి గురించి వారికి అనుకూలంగా పచ్చ మీడియా ఛానల్స్ కూడా దుమ్మెత్తి పోస్తున్న,ఇసుక రాంపుకు సంబంధించి టిడిపి పార్టీకి చెందిన సింగవరం సర్పంచ్ వీడియో బహిర్గతం అయినా ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు.ఎన్నో ఏళ్లుగా అన్ని లైసెన్సులు కలిగి ఉండి పద్ధతి ప్రకారం వ్యాపారం చేసుకుంటున్నా క్వారీ యజమానులను బెదిరించి,లారీలను ఆపి డబ్బులు డిమాండ్ చేసిన సంగతి ప్రతి ఒక్కరికి తెలిశాన్నారు.


ప్రశాంతమైన రాజానగరం నియోజకవర్గాన్ని అరాచక పాలనతో కలుషితం చేస్తున్నారని భూపాలపట్నం గ్రామంలో డ్రగ్స్ కలకలం,అదే విధంగా బూరుగుపూడి గ్రామంలో రేవ్ పార్టీలను జిల్లాలో ఎక్కడా చూడలేదని,అనకాపల్లి గ్రామంలో భారీగా దొరికిన గంజాయి కేసుకు సంబంధించిన మూలాలు మన ప్రాంతానికి సంబంధించిన ఎమ్మెల్యే అనుచరులు ఉండడంతో నియోజకవర్గ ప్రతిష్టను దిగజారుస్తున్నారని తన ఆవేదన వ్యక్తం చేశారు.ఇసుక,మట్టి,బ్రాందీ షాపులు,అలాగే వి ఆర్ ఓ దగ్గర నుంచి ఎమ్మార్వో వరకు అన్ని రకాల ఉద్యోగస్తుల బదిలీలు, పోస్టింగులకు పూర్తిగా దోపిడీయే ఎజెండాగా పాలనా సాగుతోందని ఆయన విమర్శించారు.

అమ్మ ఒడి,రైతు భరోసా,

ఆసరా,చేయుత వంటి పథకాలకు ఇప్పటికే కూటమి ప్రభుత్వం పంగ నామాలు పెట్టిందని పెట్టిందని ఇప్పటికే ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం మేల్కొకపోతే రానున్న రోజులే ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండుగగా రథోత్సవం..





**అనపర్తి,పెన్ పవర్,జనవరి 2:**తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా... స్వామివారి రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. మంగళ వాయిద్యాలు , కేరళ సాంప్రదాయ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల్లో స్వామి వారి రథోత్సవం వేడుకలా సాగింది. ఉత్సవంలో భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు వెంటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. డిసెంబర్ 24 న ప్రారంభమయిన ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి . ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. 10 రోజులు ప్రత్యేక పూజలతో పాటు పలు వాహనాలపై స్వామి వారికీ గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

# పాఠశాలల అభివృద్ధికి ఎస్ఎంసీలు కృషిచేయాలి



**కరప, పెన్ పవర్, జనవరి 02:** ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రతివిద్యార్థికి అందించడంతో పాటు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్కూలు మేనేజ్మెంట్ కమిటీ(ఎస్ఎంసీ)లు కృషిచేయాలని ఎంఈఓలు కె.బుల్లికృష్ణవేణి, పి. సత్యనారాయణలు సూచించారు. మండలం పెద్దాపురప్పాడులోని బిరుదా సూర్యనారాయణ(ఫకీర్రావు) జెడ్పీ ఉన్నతపాఠశాలలో గురువారం మండలస్థాయిలో ఏర్పాటుచేసిన 65 పాఠశాలలనుంచి ఒక ఉపాధ్యాయుడు, ఒక ఎస్ఎంసీ సభ్యుడు వంతున పాల్గొనగా వారికి ఒకరోజు శిక్షణాకార్యక్రమాన్ని నిర్వహించి, ఎంఈఓలు మాట్లాడారు. విద్యార్థుల డ్రాపవుట్స్ తగ్గించి, బడిలో విద్యార్థుల హాజరు పెంచాలన్నారు. పాఠశాలల్లో పారిశుధ్యపనులు సక్రమంగి నిర్వహించేలా, నాణ్యతాప్రమాణాలతో మధ్యాహ్న భోజనపథకం మెనూప్రకారం అమలు జరిగేలా ఎస్ఎంసీలు పర్యవేక్షించాలని సూచించారు. ఈసందర్భంగా జిల్లాస్థాయిలో శిక్షణపొందిన రిసోర్స్ పర్సన్స్ వి.రామ్మోహన్, సీహెచ్వీ రామకృష్ణ, డి.లక్ష్మి, ఎ. మంగాదేవి, ఎల్.దివ్యలు ఎస్ఎంసీల విధులు, బాధ్యతలను వివరించి, చేయాల్సిన విధివిధానాలపై శిక్షణ ఇచ్చారు. ఇక్కడ శిక్షణ పొందినవారు తమ పాఠశాలలో ఈనెల 6వ తేదీన మిగిలిన సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎంఈఓలు తెలిపారు. హెచ్ఎం ఎస్ఎస్ఎస్ శ్రీనివాసరావు, సీఆర్పీలు పలకా రాజు, పి.సత్యనారాయణ.జి. సారాకుమారి, పి.సునీత, వై. నాగలక్ష్మికుమారి, బి.సుజాతలు పాల్గొన్నారు.

# జగన్మోహిని కేశవ స్వామి గోపాలస్వామిల మాస కళ్యాణం





**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 2 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి గోపాల స్వామి ఆలయం శ్రావణ నక్షత్రం సందర్భంగా ఆలయం లో గురువారం మాస కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా ఆలయ అర్చకులు వాడపల్లి శేష చార్యులు, ఆలయ వేద పండితులు అవధాని,నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు స్వామి వారి మాస కల్యాణం మహోత్సవంలో పాల్గొన్నారు. స్వామి వారి మహోత్సవం అనంతరం స్వామివారి ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి బి వెంకటరమణమూర్తి, మాట్లాడుతూ తదుపరి మాస కల్యాణం జనవరి 30న జరుగునని వివాహం,సంతానం విద్య, ఉద్యోగం బదిలీ, పదోన్నతి,విదేశీయానం, ఆరోగ్యం, వ్యాపారం, భక్తుల



కోరికలు తీరాలంటే మాస కళ్యాణ మహోత్సవం పాల్గొనవలెను భక్తులు గమనించిం 919911334733 నెంబర్ కు సంప్రదించి ఆన్లైన్ ద్వారా 750రూ చెల్లించి పూజలు పాల్గొనవచ్చని కళ్యాణం అనంతరం ప్రసాదం పోస్ట్ ద్వారా పంపడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలిపారు.

# ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కూనవరం,పెన్ పవర్,జనవరి 2.**స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం కూనవరం నందు ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ( ఏ టి ఏ) క్యాలెండర్ ను,స్టిక్కర్ క్యాలెండర్ ను ఎంఈఓ వి వి లక్ష్మినారాయణ,తుర్రం లక్ష్మయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంఈఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పాఠశాలలను గ్రామస్తులు, ఎస్ఎంసి సహకారంతో ఏజెన్సీ ప్రాంతం విద్యాభివృద్ధికి తోడ్పడే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.ముఖ్య అతిథిగా ఆటా జిల్లా అధ్యక్షులు సరియం అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ యూనియన్ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు గిరిజన ఉపాధ్యాయులకు రావాల్సిన ఉద్యోగ,ఉపాధి నియామకాలు,ప్రమోషన్ల కోసం ఉద్యమాలు చేసామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కట్టం వీరయ్య,మండల అధ్యక్షులు జితేంద్ర,మహిళా కార్యదర్శులు సోడే దుర్గ, పాయం భవాని,సోడే జయమ్మ,మడకం సుజాత కుంజ జితేంద్ర,బొడ్డు శ్రీను, కుంజా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మూడోవ రోజు కొనసాగిన..



●కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు



**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 2 :** మూడోవ రోజు కొనసాగిన కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య (పిఎంటి, పిఈటి) పరీక్షలు పారదర్శకంగా, నిష్పక్షపాతముగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్ ఆధ్వర్యంలో జరిగాయి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు(ఏపీ ఎస్ఎల్ ఆర్బి) పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి విశాఖపట్నం ( అనకాపల్లి ,విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు ) జిల్లాకు సంబంధించి పోలీసుకానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు విశాఖపట్నం, కైలాసగిరి వద్ద గల అనకాపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ మైదానం నందు జరుగుతున్నాయి. జనవరి 02 తేదీన 3వ రోజు 600 మంది అభ్యర్దులు పురుష అభ్యర్దులు దేహ దారుడ్య పరీక్షలలో పాల్గొంటారని , పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు ఆదేశాలు జారీ చేశారు. ఈ రోజు 228 మంది అభ్యర్దులు బయోమెట్రిక్ కు హజరయ్యారు. అభ్యర్థులకు మొదటగా సర్టిఫికెట్స్ పరిశీలించారు. ఆతర్వాత బయోమెట్రిక్ తీసుకున్నారు. తదనంతరం ఎత్తు, చాతీ వంటి ఫిజికల్ మెజర్ మెంట్స్ నిర్వహించారు. పరీక్షలలో భాగంగా 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.

జిల్లా ఎస్పీ స్వీయ పర్యవేక్షణలో పారదర్శకంగా పిఎంటి, పిఈటి పరీక్షలు కొనసాగాయి. రేపటి నుండి అనగా జనవరి 3,4 తేదీలు మరియు 6వ తేదిలలో మహిళా పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రత్యేకముగా మహిళా పోలీసు అధికారులు మరియు సిబ్బంది తో పోటీ పరీక్షలను నిర్వహణ జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

అభ్యర్థులు తమతో పాటు తీసుకురావలసిన సర్టిఫికెట్స్ :

సెకండరీ స్కూల్ / మెట్రిక్ సర్టిఫ్ కేట్ లేదా తత్సమాన సర్టిఫికేట్, ఇంటర్మీడియట్ లేదా దాని తత్సమాన సర్టిఫికేట్, ఇంటర్మీడియట్ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత సాధించని ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఎస్ ఎస్ సి లేదా దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఇంటర్మీడియట్ చదివినవారు 1వ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షకు హాజరయ్యారు మరియు 2వ సంవత్సరం తప్పనిసరిగా సమర్పించాలి 1వ మరియు 2వ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల మార్కుల మెమోరాండం, స్టడీ %ఉ% కండక్ట్ సర్టిఫికేట్ (4 వ తరగతి నుండి 10 వ తరగతి , ఇంటర్మీడియట్) కుల దృవీకరణ పత్రము కమ్యూనిటి సర్టిఫికెట్, నివాసం స్థానిక స్థితిని నిర్ణయించడానికి సంబంధిత మండల్ తహసిల్దార్ జారీ చేసిన సర్టిఫ్ కేట్ (ప్రైవేట్ స్టడీ కోసం), సీసీపీ సర్టిఫ్ కేట్ (పోలీస్ ఉద్యోగస్తుల పిల్లలు), ఉద్యోగుల కోసం సర్వీస్ సర్టిఫికేట్ (హెచ్ జి ఎస్ పోలీస్ ఉద్యోగులు), స్థానిక అభ్యర్థిత్వానికి మైగ్రేషన్ సర్టిఫికేట్, ఇతర సర్టిఫికెట్లు వర్తిస్తే, స్కోరు కార్డ్ ( ఒరిజినల్ రిసల్ట్ ),

స్టేజ్-1 అప్లికేషన్ల స్టేజ్-%××% అప్లికేషన్, పెట్ ఈవెంట్ లకు గర్భిణీ స్త్రీలకు మినహాయింపు ఉన్నది వారు మినహాయింపు కోసం ఎస్ఎల్పిఆర్బికి ఎస్సీటీపీసి-పీఎంటిపిఈటి ఏ%ంశ్రీజూతీఎ.ఖజూజూశీశ్రీఅఎవ.స్త్రశీజ.ఱఅ% మెయిల్ ద్వారా సంబంధిత పత్రాలు పంపాలి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్.మోహన్ రావు , ఎస్బీ డిఎస్పీ బి.అప్పారావు , ఎఆర్ డిఎస్పీ పి.నాగేశ్వర రావు, ఎస్బీ ఇన్స్పెక్టర్ బాలసూర్యరావు ,సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ టి.కళ్యాణి, ఆర్ఐలు ఎల్. మన్మధరావు, బి.రామకృష్ణారావు, ఐటి కోర్ ఎస్సై బి.సురేష్ బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# హైందవ శంఖారావం పోస్టరు విడుదల



**గోకవరం.పెన్ పవర్.జనవరి 2 :** విజయవాడ సమీపంలోని కేసరపల్లి వద్ద నిర్వహించే 'హైందవ శంఖారావం' సభ పోస్టరును గురువారం విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు,ఆర్ఎస్ఎస్ రాష్ట్ర బాధ్యులు ఓలేటి సత్యనారాయణ,ప్రాంతీయ కార్యదర్శి సోము చేతులమీదుగా విడుదల చేశారు.స్థానిక సిఎండి లే అవుట్ నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడారు. హైందవ శంఖారావం భారీ బహిరంగ సభకు ప్రతి హిందువు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఒక దివ్యమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, లక్షలాది మంది విజయవాడకు తరలి వెళ్లడానికి సిద్ధమవుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి తరలి వెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.కోరుకొండ మండల నాయకులు ఏపీఆర్ చౌదరి, గోకవరం మండల నాయకులు ఇనకోటి బాపన్న దొర తో కలిసి గోకవరం, కోరుకొండ మండలం నుంచి హైందవ శంఖారావం సభకు తరలి వెళ్లడానికి సన్నహాలు చేస్తున్నామన్నారు. అనంతరం ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ఇంచార్జ్ ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ సుమారు నాలుగు నుంచి ఐదు లక్షల మందితో హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. మన హైందవ ధర్మాన్ని రక్షించుకోవడం,దేవాలయల స్వయం ప్రతిపత్తిని రక్షించడం,దేవాలయాల ఆస్తులను కాపాడటం దేవాలయల నుంచి భక్తులకు ఏదైతే సంస్కారం అందాల్సి ఉందో ఆ సంస్కారం అందే విధంగా చర్యలు తీసుకోవడంకోసమే ఈ సభ నిర్వహణ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ భారీ బహిరంగ సభకు దేశవ్యాప్తంగా అందరూ తమ బాధ్యతగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టా మంగరాజు రామసేన సభ్యులు వరసాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పరామర్శ



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జనవరి 2:** సీనియర్ పాత్రికేయులు నక్క శ్రీను మాతృమూర్తి నక్క వెంకటరత్నం(65) గురువారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందడంతో కామయ్యపాలెం వెళ్లి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని ఎలా జరిగింది అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు. నక్క శ్రీనును పరామర్శించిన వారిలో గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు రేవా బి ఎజ్రా శాస్త్రి, వైసిపి మండల అధ్యక్షులు చందా ప్రసాద్ పాత్రికేయులు, వివిధ సంఘాల పాస్టర్లు సంఘస్తులు, గ్రామస్తులు ఉన్నారు.

# బటన్ నొక్కుడెప్పుడు

## వివిధ వర్గాల నుంచి ప్రశ్నలు

**విజయవాడ, జనవరి 2, పెన్ పవర్:** గత ప్రభుత్వంలో అలవాటయిన బటన్ నొక్కే కార్యక్రమం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత లేదు. 2019 నుంచి 2024 వరకూ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బటన్ నొక్కడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. కానీ చంద్రబాబు ప్రాధాన్యతలు వేరు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందచేయాలనుకుంటున్నారు తప్పించి నేరుగా డబ్బులు వారి ఖాతాల్లో నగదు జమ చేసేందుకు పెద్దగా సుముఖత చూపరు. అందుకే గత ఏడు నెలల నుంచి బటన్ నొక్కడం అనేది లేదు. జనాల ఖాతాల్లో కూడా నగదు కనపడటం లేదు. కేవలం పింఛనుదారులకు మినహా ఇప్పటి వరకూ ఆర్థిక సాయాన్ని కూటమి ప్రభుత్వం అందించింది లేదనే చెప్పాలి. అందుకు రాష్ట్ర ఖజానా కూడా ఒక కారణమని అధికార పార్టీ చెబుతుందిగత ప్రభుత్వంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ దాదాపు నెలలో ఒకటి రెండు సార్లు ఎవరో ఒకరికి బటన్ నొక్కి నగదును నేరుగా వారి ఖాతాల్లో జమ చేసేవారు. వారికి ఆర్థికంగా ఇవి ఉపయోగపడేవి. అమ్మఒడి, వసతి దీవెన, చిరు వ్యాపారులు, చేనేతలు, మత్స్యకారులు ఇలా అన్ని సామాజికవర్గాల వారికి కూడా క్యాలెండర్ ను రూపొందించుకుని మరీ నగదును జమ చేసేవారు. తమకు ఈ డబ్బులు గ్యారంటీగా వస్తాయని భావించేవారు. సంక్రాంతి పండగను హుషారుగా ఆనందంగా జరుపుకునే వారు. కానీ గడిచిన ఏడు నెలల నుంచి రూపాయి కూడా బ్యాంకు అకౌంట్ లో పడకపోవడంతో ఒకింత అసంతృప్తితో ఉన్నారన్నది వాస్తవం. బ్యాంకు ఖాతాల్లో నగదు లేక ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు... గత ప్రభుత్వం అప్పులు చేసి వెళ్లిందని, ఖజానా ఖాళీ చేసి వెళ్లిందని అధికార పార్టీ నేతలు చెబుతున్నప్పటికీ దానిని ప్రజలు నమ్మే పరిస్థితి కనిపించడం లేదు. ఎందుకంటే తమకు అవన్నీ అనవసరం. తమకు అవసరమైనది నగదు. అది అందనప్పుడు అభివృద్ధి, సంక్షేమం అంటూ ప్రకటనలు తమకు కూడు బెడతాయా? ని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతలు వేరుగా ఉండటంతోనే ప్రజలకు తొలి రెండు నెలల్లోనే అర్థమయింది. చంద్రబాబు అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రయారిటీ ఇస్తారు. ఆ రెండు దీర్ఘకాలంలో సంపదను సృష్టిస్తాయని ఆయన బలంగా నమ్ముతున్నారు. అప్పుడు ఆర్థికంగా పేదలు బలపడతారని భావిస్తున్నారు. కానీ జనం మాత్రం అలా అనుకోవడం లేదు. తమకు ఎలాంటి నగదు ఇవ్వకపోవడమేంటని కొందరు ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను నిలదీసే పరిస్థితికి గ్రామాల్లో వచ్చిందని అంటున్నారు. ఉత్తరాంధ్రకు చెందిన ఒక ఎమ్మెల్యే అయితే గ్రామస్తులకు నచ్చచెప్పలేక వెనుదిరిగారు. ప్రభుత్వం పాలసీ ప్రకారం వెళుతుంది. రహదారులు బాగాలేకున్నా, రాష్ట్రానికి రాజధానికి లేకున్నా వారికి ఫరక్ పడదు. తమకు అలవాటుగా మారిన నగదు బ్యాంకు ఖాతాల్లో కనిపించకపోయే సరికి ఆ ఫ్రస్టేషన్ ను ప్రజా ప్రతినిధులపై చూపిస్తున్నారంటున్నారు. అయితే ఏడు నెలలే అయినందున ప్రభుత్వం తన ప్రాధాన్యతలను అమలు చేస్తుందని, గతంలో జగన్ కూడా అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలల తర్వాతనే పథకాలు అమలు చేశారని, తాము కూడా అంతేనని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. మొత్తం మీద కూటమి పార్టీ పాలనపై మాత్రం తమకు నగదు బదిలీ చేయడం లేదన్న అసంతృప్తి మాత్రం గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తుందంటున్నారు,గత ప్రభుత్వంలో అలవాటయిన బటన్ నొక్కే కార్యక్రమం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత లేదు. 2019 నుంచి 2024 వరకూ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బటన్ నొక్కడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. కానీ చంద్రబాబు ప్రాధాన్యతలు వేరు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందచేయాలనుకుంటున్నారు తప్పించి నేరుగా డబ్బులు వారి ఖాతాల్లో నగదు జమ చేసేందుకు పెద్దగా సుముఖత చూపరు. అందుకే గత ఏడు నెలల నుంచి బటన్ నొక్కడం అనేది లేదు. జనాల ఖాతాల్లో కూడా నగదు కనపడటం లేదు. కేవలం పింఛనుదారులకు మినహా ఇప్పటి వరకూ ఆర్థిక సాయాన్ని కూటమి ప్రభుత్వం అందించింది లేదనే చెప్పాలి. అందుకు రాష్ట్ర ఖజానా కూడా ఒక కారణమని అధికార పార్టీ చెబుతుంది. గతంలో అలవాటయి... గత ప్రభుత్వంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ దాదాపు నెలలో ఒకటి రెండు సార్లు ఎవరో ఒకరికి బటన్ నొక్కి నగదును నేరుగా వారి ఖాతాల్లో జమ చేసేవారు. వారికి ఆర్థికంగా ఇవి ఉపయోగపడేవి. అమ్మఒడి, వసతి దీవెన, చిరు వ్యాపారులు, చేనేతలు, మత్స్యకారులు ఇలా అన్ని సామాజికవర్గాల వారికి కూడా క్యాలెండర్ ను రూపొందించుకుని మరీ నగదును జమ చేసేవారు. తమకు ఈ డబ్బులు గ్యారంటీగా వస్తాయని భావించేవారు. సంక్రాంతి పండగను హుషారుగా ఆనందంగా జరుపుకునే వారు. కానీ గడిచిన ఏడు నెలల నుంచి రూపాయి కూడా బ్యాంకు అకౌంట్ లో పడకపోవడంతో ఒకింత అసంతృప్తితో ఉన్నారన్నది వాస్తవం. బ్యాంకు ఖాతాల్లో నగదు లేక ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసిందన్నా... గత ప్రభుత్వం అప్పులు చేసి వెళ్లిందని, ఖజానా ఖాళీ చేసి వెళ్లిందని అధికార పార్టీ నేతలు చెబుతున్నప్పటికీ దానిని ప్రజలు నమ్మే పరిస్థితి కనిపించడం లేదు. ఎందుకంటే తమకు అవన్నీ అనవసరం. తమకు అవసరమైనది నగదు. అది అందనప్పుడు అభివృద్ధి, సంక్షేమం అంటూ ప్రకటనలు తమకు కూడు బెడతాయా? ని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతలు వేరుగా ఉండటంతోనే ప్రజలకు తొలి రెండు నెలల్లోనే అర్థమయింది. చంద్రబాబు అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రయారిటీ ఇస్తారు. ఆ రెండు దీర్ఘకాలంలో సంపదను సృష్టిస్తాయని ఆయన బలంగా నమ్ముతున్నారు. అప్పుడు ఆర్థికంగా పేదలు బలపడతారని భావిస్తున్నారు. గ్రామాల్లో నిలదీత మొదలు... కానీ జనం మాత్రం అలా అనుకోవడం లేదు. తమకు ఎలాంటి నగదు ఇవ్వకపోవడమేంటని కొందరు ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను నిలదీసే పరిస్థితికి గ్రామాల్లో వచ్చిందని అంటున్నారు. ఉత్తరాంధ్రకు చెందిన ఒక ఎమ్మెల్యే అయితే గ్రామస్తులకు నచ్చచెప్పలేక వెనుదిరిగారు. ప్రభుత్వం పాలసీ ప్రకారం వెళుతుంది. రహదారులు బాగాలేకున్నా, రాష్ట్రానికి రాజధానికి లేకున్నా వారికి ఫరక్ పడదు. తమకు అలవాటుగా మారిన నగదు బ్యాంకు ఖాతాల్లో కనిపించకపోయే సరికి ఆ ఫ్రస్టేషన్ ను ప్రజా ప్రతినిధులపై చూపిస్తున్నారంటున్నారు. అయితే ఏడు నెలలే అయినందున ప్రభుత్వం తన ప్రాధాన్యతలను అమలు చేస్తుందని, గతంలో జగన్ కూడా అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలల తర్వాతనే పథకాలు అమలు చేశారని, తాము కూడా అంతేనని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. మొత్తం మీద కూటమి పార్టీ పాలనపై మాత్రం తమకు నగదు బదిలీ చేయడం లేదన్న అసంతృప్తి మాత్రం గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తుందంటున్నారు.

# ఏపీలో వైరల్ అవుతున్న సోషల్ మీడియా క్యాంపెయిన్స్



**గుంటూరు, జనవరి2, పెన్ పవర్:** సోషల్ మీడియాపై ఏపీ సర్కార్ నయా ప్రచారాన్ని ప్రారంభించింది. సోషల్ మీడియాను మంచికి వాడుదామంటూ భారీ హోర్డింగ్‌లతో ప్రజలకు పిలుపు ఇస్తుంది. మరోవైపు సినీ సెలబ్రిటీలు కూడా రంగంలోకి దిగి ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాను మంచి కోసమే ఉపయోగించుకోవాలని, అంతే తప్పా తప్పుడు ప్రచారంతో ఇతరుల పట్ల ద్వేషం ప్రదర్శించొద్దని కోరుతున్నారు.సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ప్రచారం, విద్వేష, విషపూరిత రాతలు వద్దని కోరుతోంది. చెడు పోస్టులు చేయొద్దని విజ్ఞప్తి చేస్తోంది. అసత్య ప్రచారాలకు, దూషణలకు స్వస్తి పలుకుదామంటూ ప్రజలకు పిలుపు ఇస్తోంది. సోషల్ మీడియాపై ప్రజలను, నెటిజన్లను చైతన్యపరిచేలా పోస్టులు చేయాలని సూచిస్తోంది. సోషల్ మీడియాను మంచికి వాడుదాం అంటూ పలు నగరాల్లో భారీ హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు వెలిశాయి. అలాగే ఆటోలపై పోస్టర్లు అతికించి ప్రచారం చేస్తోన్నారు. చెడు వినొద్దు, చెడు చూడొద్దు, చెడు మాట్లాడవద్దు అనే గాంధీజీ సూక్తి కాన్సెప్ట్‌తో సోషల్ మీడియాపై క్యాంపెయిన్ చేస్తోంది.త్రీ మంకీస్ బొమ్మకు ఫోర్త్ మంకీ చేర్చి చెడు పోస్టులు వద్దంటూ ఆసక్తికరంగా హోర్డింగులు ప్రభుత్వం పెట్టింది. పోస్ట్ నో ఈవిల్ (చెడు పోస్టు వద్దు) పేరుతో నాలుగో మంకీ బొమ్మతో భారీ హోర్డింగ్‌ల ఏర్పాటు చేశారు. మేక్ సోషల్ మీడియా ఎ పాజిటివ్ ఎక్స్ పీరియన్స్ పేరుతో ప్రధాన కూడళ్లలో హోర్డింగ్స్ పెట్టారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ప్రచారం చేయవద్దని, విద్వేష, విషపూరిత రాతలు వద్దంటూ ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాను మంచికి, పాజిటివ్ అంశాలకు వేదికగా మార్చుదామని అనే స్లోగన్‌తో పిలుపు ఇస్తున్నారు.విజయవాడ- గుంటూరు దారిలో తాడేపల్లి హైవే వద్ద భారీ హోర్డింగ్‌ల పెట్టారు. రాజధాని అమరావతితో పాటు తిరుపతి, విశాఖపట్నం వంటి నగరాల్లో ఫ్లెక్లీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. అందరికీ అర్థమయ్యేలా ఆంగ్లం, తెలుగు భాషల్లో వీటిని ప్రదర్శించారు. సోషల్ మీడియాలో విష ప్రచారాన్ని, వ్యక్తిత్వ హననాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం, ఈ తరహా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇప్పటికే బూతులు, మార్ఫింగ్‌లతో పోస్టుల పెట్టిన వారిపై ఇప్పటికే ప్రభుత్వం కఠిన చర్యలకు దిగింది. సోషల్ మీడియాపై ప్రజలను, నెటిజన్లను చైతన్యపరిచేలా తాజాగా క్యాంపెయిన్ నిర్వహిస్తోంది.ఈ క్యాంపెయిన్‌లో హీరో, హీరోయిన్ సినీ ప్రముఖులు భాగస్వామ్యం అయ్యారు. శ్రీలీల, అడవి శేషు, అఖిల్ తదితర నటీనటులు కూడా ప్రచారం చేస్తున్నారు. హీరోయిన్ శ్రీలీల వీడియో విడుదల చేశారు. "లైక్స్ కోసం, వ్యూస్ కోసమని తప్పుడు వార్తలను ప్రచారం చేయొద్దు. మీ వ్యూస్ కోసం ఇంకొకరిని యూజ్ చేసుకోవద్దు. అసత్య ప్రచారాలకు దూరంగా ఉందాం. సామాజిక బాధ్యత వహిద్దాం" అంటూ పేర్కొన్నారు.హీరో నిఖిల్ విడుదల చేసిన వీడియోలో "మనం ఒక వస్తువు కొనేటప్పుడు ఎలాగైతే ఎక్స్‌పైర్ డేట్ చూస్తాం. కానీ సోషల్ మీడియాలో పోస్టు చేసేటప్పుడు అది నిజమా? కాదా? అని ఎందుకు చెక్ చేయం. ఎందుకంటే ఏమవుతుందిలే అనే క్యాజువల్‌గా తీసుకుంటాం. కానీ మీరు సరదాగా షేర్ చేసే ఆ ఫేక్ న్యూస్ కొన్ని జీవితాలను నాశనం చేస్తోంది. కనుక మీరు న్యూస్ షేర్ చేసేముందు, అది నిజమా? కాదా? అని ఒకసారి చెక్ చేసుకోండి. సోషల్ మీడియాను పది మందికి ఉపయోగపడేలా వాడుదాం. అంతేతప్ప ఇబ్బందిపెట్టేలా కాదు" అంటూ పేర్కొన్నారు.నటుడు అడవి శేషు విడుదల చేసిన వీడియోలో "ఏమవుతుందిలే అనుకుని ఒక అమ్మాయి పోస్టు కింద చెడ్డ కామెంట్ పెడితే, అది చదివి వారు ఆందోళన చెందుతారు. ఏం కాదులే అనుకుని ఫేక్ న్యూస్ షేర్ చేస్తే, అదే నిజమని చాలా మంది అనుకుంటారు. సో కాస్త ఆలోచిద్దాం. బాధ్యతగా ఫేక్ న్యూస్ షేర్ చేయొద్దు. చెడ్డ కామెంట్లు పెట్టొద్దు" అని అన్నారు. మరోవైపు జనసేన పార్టీ కూడా సోషల్ మీడియా వేదికగా క్యాంపెయిన్ నిర్వహిస్తోంది.

**ఉద్యమం చేస్తున్నది ఎవరు**

అందరికీ అర్థమయ్యేలా ఆంగ్లం, తెలుగు భాషల్లో వీటిని ఏర్పాటు చేశారు.సోషల్ మీడియాను మంచి కోసం వాడుదాం అంటూ ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ద్వారా చైతన్యం తెచ్చేందుకు వీటిని ఏర్పాటు చేసినట్లుగా తెలుస్తోంది. చిన్న చిన్న పోస్టర్లు కాదు ఏకంగాపెద్ద పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ ఫ్లెక్సీలు చర్చనీయాంశం అవుతున్నాయి. సోషల్ మీడియా వల్ల జరుగుతున్న అనర్థాలు.. మంచి కోసం ఎలా ఉపయోగించుకోవాలన్న చర్చ కూడా వస్తోంది. ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే.. వీటిని ఎవరు ఏర్పాటు చేశారనేదానిపై మాత్రం స్పష్టత లేదు. సినిమా తారలతోనూ ప్రచారం చేయిస్తున్నారు. సలహాలు, నీతులు ఉరకనే చెబుతారు. భారీ హోర్డింగ్‌లకు వేలల్లో వసూలు చేస్తారు ఇలా అన్ని సిటీల్లో వేయాలంటే లక్షలు ఖర్చవుతుంది. అయినా ఎవరూ ఖర్చు పెట్టి చెప్పరు. కానీ ఏపీలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల విషయంలో ఎవరి పేర్లు లేవు. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఉంటే జారీ చేసిన వారు సమాచార, ప్రచార సంబంధాల శాఖ అని వేసుకునేవారు. కానీ అలా వేయలేదు. ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసి ఉంటే అంత ఖర్చుపెట్టి పబ్లిసిటీ చేసుకోవడం లేదు.

# కాపు సామాజిక వర్గంలో ఆందోళన

**కాకినాడ, జనవరి 2, పెన్ పవర్:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ అధికారంలోకి రాకముందు ఒకలా.. వచ్చిన తర్వాత మరొకలా కనిపిస్తున్నారు. చంద్రబాబు నాయుడు చెప్పినట్లే నడుచుకుంటూ తన పార్టీని పణంగా పెడుతున్నారని సొంత పార్టీ నేతలే అనుకుంటున్నారు. ఎన్నికలకు ముందు అయితే ఒక విధంగా పవన్ కల్యాణ్ ను ఆయన అభిమానులు, సామాజికవర్గం ఊహించుకుంది. కానీ ఇంతలా తగ్గుతారని మాత్రం పవన్ విషయంలో అంచనా వేయలేదు. అంతా చంద్రబాబు దర్శకత్వంలోనే పనిచేస్తున్నట్లు అర్థమవుతుంది. ఇతరపార్టీల నుంచి చేరుతున్న నేతల విషయంలోనూ చంద్రబాబు సూచనల మేరకే కండువాలు కప్పుతున్నారన్న కామెంట్స్ మాత్రం జనసేన పార్టీలో బలంగా వినిపిస్తున్నాయిఒంగోలుకు చెందిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి నుంచి నిన్న మంగళగిరి నియోజకవర్గ నేత గంజి చిరంజీవి వరకూ తన పార్టీలో చేర్చుకోవడం వెనక చంద్రబాబు నాయుడు ఆలోచన ఉందని చెబుతున్నారు. అక్కడ వైసీపీని బలహీనం చేయాలన్న ఆలోచనతో తాను నేరుగా చేర్చుకోవడానికి చంద్రబాబుకు ఇబ్బందులున్నాయి. సొంత పార్టీ నేతలు వ్యతిరేకిస్తారు. అలాగని వైసీపీ అక్కడ వచ్చే ఎన్నికల్లోనూ బలంగా ఉండకూడదు. అయితే అదే సమయంలో ఆ నేతలు కూడా వైసీపీలో కొనసాగకూడదు. ఇది చంద్రబాబు నాయుడు ఆలోచన. అందుకే తన పార్టీలోకి నేరుగా చేర్చుకోలేని నేతలను జనసేన వైపునకు పంపుతున్నారన్న కామెంట్స్ పార్టీలో వినపడుతున్నాయి.ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయ భాను చేరిక విషయంలోనూ ఇదే జరిగిందని చెబుతున్నారు. జగ్గయ్యపేటలో బలమైన నేత ఉదయ భాను కావడంతో అతనిని జనసేనలోకి పంపితే తమకు వచ్చే ఎన్నికల్లో ఎలాగూ రాజకీయంగా ఇబ్బందులుండవన్న అంచనాలతో ఈ పనిచేశారంటున్నారు. అలాగే మంగళగిరి నియోజకవర్గంలో ముఖ్యనేత గంజి చిరంజీవిని కూడా జనసేనలోకి పంపింది చంద్రబాబేనన్న టాక్ పార్టీలో బలంగా వినిపిస్తుంది. ఎందుకంటే మంగళగిరిలో నారా లోకేష్ కు మరింత పట్టు పెంచాలంటే గంజి చిరంజీవిని తమలో కలుపుకోవాలి. అయితే తన పార్టీలోకి నేరుగా చంద్రబాబు తీసుకోలేరు. అందుకే గంజి చిరంజీవిని జనసేనలోకి పంపి మంగళగిరిలో లైన్ క్లియర్ చేశారంటున్నారు.జనసేనలో చేరే ప్రతి చేరిక వెనక చంద్రబాబు ఆలోచన ఉంటుందని చెబుతున్నారు. రేపు తమ్మినేని సీతారాం కూడా జనసేనలో చేరితే అది చంద్రబాబు డైరెక్షన్ అన్న కామెంట్ వినపడుతుంది. ఇప్పుడు జనసేనలో చేరిన నేతలు ఎవరికీ వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దక్కే అవకాశం లేదు. అక్కడ టీడీపీ నేతలే పోటీ చేస్తారు. ఒకవేళ నియోజకవర్గాల పెంపు జరిగి అక్కడ సానుకూలత ఉంటే తప్ప వీరికి టిక్కెట్ దక్కే అవకాశం లేదు. జనసేన కోటాలో చేరిన వారికి టిక్కెట్ దక్కకపోయినా పెద్దగా ఇబ్బంది ఉండదు. అదే సమయంలో టీడీపీ విజయానికి ఢోకా ఉండదు. ఈ ప్లాన్ లోనే చంద్రబాబు పవన్ కల్యాణ్ ద్వారా అమలు చేస్తున్నారని, అందుకోసమే పవన్ కు ఇష్టం లేకపోయినా కొందరిని చేర్చుకుంటున్నారని పార్టీలో ముఖ్యనేతలే చెబుతుండటం విశేషం.

## కల్లు, గీత కార్మికులకు 340 షాపులు

**ఒంగోలు, జనవరి 2, పెన్ పవర్:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఏపీలో గీత కులాలకు మద్యం దుకాణాలను కేటాయించేందుకు రంగం సిద్ధమైంది. మద్యం దుకాణాల కేటాయింపులో గీత కులాలకు ఇస్తామన్న హామీ నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మద్యం షాపుల్లో గీత కులాలకు 10 శాతం షాపులు కేటాయించాలని, ఇందుకు సంబంధించి వారం రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.రాష్ట్రంలో మొత్తం 3,396 మద్యం షాపులు ఉండగా ఇందులో 10 శాతం అంటే 340 షాపులు గీత కులాలకు ఇవ్వనున్నారు. గౌడ, శెట్టి బలిజ, ఈడిగ, గామల్ల, కలాలీ, శ్రీసాయన, శెగిడి, గౌండ్ల, బలిజ, యాత, సోంది వంటి కులాలకు 10 శాతం రిజర్వేషన్ కింద షాపులు కేటాయిస్తారు. షాపులను అక్కడ ఉన్న ఆయా కులాల సంఖ్య ఆధారంగా వారికి కేటాయిస్తారు.ఒక్కొక్కరు ఎన్ని షాపుల కోసం అయినా ఫీజు చెల్లించి ధరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఒక వ్యక్తికి ఒకటే షాపు కేటాయిస్తారు. ఈ షాపుల కాలపరిమితి 2026 సెప్టెంబర్ 30 వరకు ఉంటుంది. దీనిపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన అధికారులు... ఆ వివరాలను సిఎం ముందు ఉంచారు. అన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి నోటిఫికేష్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారుమద్యం రిటైల్ షాపులకు ఇచ్చే మార్జిన్ ను కూడా పెంచుతూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు మద్యం షాపులకు 10.5 శాతం మార్జిన్ ఇస్తున్నారు. దీని వల్ల తాము నష్టపోతున్నామని, మార్జిన్ పెంచాలని యజమానులు కోరుతున్నారు. ఈ విషయంలో వాస్తవ పరిస్థితులను పరిశీలించిన ప్రభుత్వం మార్జిన్ ను తెలంగాణలో ఇచ్చినట్లు ఇక్కడ కూడా 14 శాతం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది.మరోవైపు రూ. 99కి మద్యం అందుబాటులోకి తేవడం, 21 శాతం అమ్మకాలు వీటిపైనే సాగుతున్నాయని... దీని వల్ల అనుకున్న స్థాయిలో ఆదాయం రావడం లేదని అధికారులు వివరించారు. రాష్ట్రంలో 72 శాతం అమ్మకాలు జరిగే 20 మద్యం బ్రాండ్ల రేట్లను తెలంగాణతో పోల్చినప్పుడు ఒక్క బ్రాండ్ తప్ప 19 బ్రాండ్ల మద్యం ఎపిలోనే తక్కువ రేటు ఉందని అధికారులు వివరించారు. ప్రతి సంవత్సరం మద్యం అమ్మకాలు పెరుగుతాయని... అయితే తక్కువ రేట్లకే మద్యం అమ్మకం వల్ల ప్రభుత్వానికి ఆశించిన స్థాయి ఆదాయం లభించడం లేదని అధికారులు తెలిపారు.ఆదాయం తగ్గినా తక్కువ రేటుకే మద్యం అన్ని చోట్లా అందుబాటులో ఉండేలా చూడాలని సిఎం అధికారులను ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్రంలో బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా ఉండాలని సిఎం సూచించారు. మద్యం తయారీ, సరఫరా, సేల్స్ ను టెక్నాలజీ సాయంతో పర్యవేక్షించి... నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని సిఎం ఆదేశించారు.హోలోగ్రామ్ ద్వారా ఎక్కడ తయారైన మద్యాన్ని ఎక్కడ అమ్ముతున్నారు అనేది కూడా తెలుసుకోవాలని.... స్టాక్ వివరాలను తెలుసుకుని తప్పు జరిగితే చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఆదాయం కోల్పోయినా పర్వాలేదని ప్రజలకు మంచి జరగాలి అని ఈ మద్యం విధానం తీసుకువచ్చామని . దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇతర రాష్ట్రాల మద్యం, నకిలీ మద్యం రాకుండా చూడాల్సిన అవసరం ఉందని సిఎం ఆదేశించారు.ఈ 6 నెలల్లో బెల్ట్ షాపుల మీద 8,842 కేసులు బుక్ చేశామని.... 26 వేల లీటర్లు సీజ్ చేశామని అధికారులు చెప్పగా.... బెల్ట్ షాపుల విషయంలో ఉపేక్షించవద్దని.... వారికి మద్యం అమ్మిన షాపుల పైనా చర్యలు తీసుకోవాలని సిఎం సూచించారు. మద్యం అక్రమ తయారీని అరికట్టేందుకు, బెల్ట్ షాపులు నియంత్రణకు, మద్యం వల్ల కలిగే అనర్థాలను వివరించేందుకు నవోదయం 2.0 పేరుతో జనవరి నుంచి ప్రత్యేక కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు అధికారులు తెలిపారు.అక్రమంగా మద్యం వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి చర్యల ద్వారా వారి జీవితాల్లో మార్పులు తెచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టనన్నట్లు అధికారులు తెలిపారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన సమీక్షకు మంత్రి కొల్లు రవీంద్ర, ఆబ్కారీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నెలకో జిల్లాకు జనసేనాని




**కడప, జనవరి 2, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తామనే హామీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రతి నెలా ఒక జిల్లాలో పర్యటించాలని ఆయన నిర్ణయం తీసుకున్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు పవన్ స్వయంగా రంగంలోకి దిగనున్నారు.2025 కొత్త ఏడాది నుంచి ప్రజల మధ్యకు వెళ్లి వారి ఇబ్బందులు తీసుకొనేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ప్రతి నెల ఒక జిల్లాను ఎంచుకొని పవన్ పర్యటించనున్నారు. ఆ జిల్లాలో వెనుకబడిన, గ్రామీణ ప్రాంతాల్లో క్యాంపు చేసేలా ఏర్పాట్లు ఉండాలని తన కార్యాలయ అధికారులకి డిప్యూటీ సీఎం దిశానిర్దేశం చేశారు.జిల్లాలోని సమస్యలు, ప్రజల స్థితిగతులు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును ప్రత్యక్షంగా ఆయన పరిశీలించనున్నారు. పర్యటనలో రోజంతా ప్రజలతో మమేకం కానున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కడప జిల్లాలో పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీ బిజీగా ఉన్నారు. రిమ్స్‌లో చికిత్స తీసుకుంటున్న గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబును పవన్ పరామర్శించారు. బాధితుడు ఎంపీడీఓ జవహర్ బాబుకు, కుటుంబసభ్యులకు నేనున్నాను.. ధైర్యంగా ఉండమంటూ పవన్ భరోసా కల్పించారు.

## అందాల కశ్మీరం... మంచులో నిండిపాయెరా...

**శ్రీనగర్, జనవరి 2, పెన్ పవర్:** జమ్ముకశ్మీర్‌లోని పలు ప్రాంతాలు మంచుమయం అయ్యాయి. ఎటువైపు చూసినా కనుచూపు మేరలో హిమపాతం దర్శనమిస్తోంది. మంచు దుప్పటి కప్పుకున్న కాశ్మీర్ అందాలు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. ఎక్కడ చూసినా పర్యాటకుల సందడే కనిపిస్తోంది. అదే సమయంలో భారీ మంచు వర్షంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా.. రైల్వే ట్రాకులపై భారీగా మంచు పేరుకుపోవడంతో పలు ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ దెబ్బతింది. దీంతో.. స్నో కట్టర్ అమర్చిన లోకోమోటివ్ ద్వారా ట్రాక్ క్లియరెన్స్ పనులు కొనసాగిస్తున్నారు రైల్వే అధికారులు.

ట్రాకులపై పేరుకుపోయిన మంచును తొలగించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు.మంచు కారణంగా పలు ప్రాంతాల్లో రైలు సర్వీసులను నిలిపివేశారు. ఈ క్రమంలోనే.. శ్రీనగర్ రైల్వే స్టేషన్‌లో మంచు పెద్దయెత్తున కురుస్తుండడంతో రైల్వే ట్రాకులు మంచుతో నిండిపోయాయి. దాంతో.. అలెర్ట్ అయిన ఇండియన్ రైల్వే టీమ్.. స్నో కట్టర్లతో రంగంలోకి దిగింది. రైలు ఇంజిన్లకు స్నో కట్టర్‌లను అమర్చి ట్రాకులపై నిలిచిన మంచును తీసివేస్తున్నారు. కంటిన్యూ హిమపాతం ఉన్నప్పటికీ.. రైల్వే కనెక్టివిటీకి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. శ్రీనగర్ రైల్వే స్టేషన్‌లో లోకోమోటివ్ స్నోకట్టర్‌లతో మంచు తొలగిస్తున్న దృశ్యాలు ఆకట్టుకుంటున్నాయి.మరోవైపు.. ఎప్పటికప్పుడు మంచు తొలగిస్తుండడంతో జమ్మూ-శ్రీనగర్ హైవేపై వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. ఇక.. మరో రెండు రోజులపాటు మంచు భారీగా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాల్లో దట్టమైన మంచు కురుస్తుందని వెల్లడించింది. ఎల్లుండి నుంచి జనవరి 6 మధ్యలో కశ్మీర్ డివిజన్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ హిమపాతం కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఇదిలావుంటే.. న్యూ ఇయర్ నేపథ్యంలో జమ్మూ కశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్‌లో మంచు అందాల మధ్య పర్యాటకులు ఎంజాయ్ చేశారు.

# మళ్లీ విరాట్ చేతికి టెస్టు జట్టు పగ్గాలు..!

**ఫామ్ లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న హిట్‌మ్యాన్**

**బీజీటీ సిరీస్‌లో ఘోరంగా విఫలమైన రోహిత్**

**కెప్టెన్‌గా, ఆటగాడిగా ఫెయిల్ కావడంతో పెరిగిన విమర్శలు**

**ఆసీస్ సిరీస్ తర్వాత టెస్టుల్లో కొనసాగే అవకాశం లేదన్న 'టైమ్స్ ఆఫ్ ఇండియా'**

**రోహిత్ తప్పుకుంటే కోహ్లీ జట్టు పగ్గాలు చేపట్టే అవకాశం ఉందన్న నివేదిక**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తర్వాత రోహిత్ శర్మ టెస్టుల్లో కొనసాగే అవకాశం దాదాపు లేదనేది పలు నివేదికల సారాంశం. దీనికి కారణం ఇటీవల బ్యాటింగ్‌లో అతని పేలవమైన ఫామ్. దీంతో రోహిత్ తీవ్ర విమర్శలకు గురయ్యాడు. అలాగే అతని వయసును కూడా మరో కారణంగా చూపుతున్నారు పలువురు మాజీలు. అదే సమయంలో న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన టెస్ట్ సిరీస్ భారత్ ఘోర ఓటమి తర్వాత అతని నాయకత్వంపై కూడా ప్రశ్నలు తలెత్తాయి. ఈ నేపథ్యంలోనే ఆస్ట్రేలియాతో సిరీస్ తర్వాత రోహిత్ టెస్ట్ క్రికెటర్‌గా కొనసాగే అవకాశం లేదని 'టైమ్స్ ఆఫ్ ఇండియా' నివేదిక పేర్కొంది.ఒకవేళ రోహిత్ టెస్టుల నుంచి నిష్క్రమిస్తే.. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ జట్టు పగ్గాలు చేపట్టే అవకాశం ఉందని తెలిపింది. దీనికి కారణం ఇటీవల భారత మాజీ కెప్టెన్ ఫీల్డ్‌లో ఎక్కువగా కల్పించుకోవడంతో పాటు జట్టు ఆటగాళ్లను ఉత్సాహ పరిచేందుకు తరచూ ప్రసంగించడం చేస్తున్నాడని నివేదిక పేర్కొంది.

ఇక భారత్‌కు అత్యంత విజయవంతమైన టెస్టు కెప్టెన్‌లలో కోహ్లీ ఒకడు. అతను టీమిండియాకు 68 మ్యాచ్‌లలో సారథ్యం వహిస్తే.. 40 మ్యాచ్‌లు గెలిపించాడు. అలాగే ఇందులో 17 పరాజయాలు ఉన్నాయి. అటు ఆస్ట్రేలియా గడ్డపై టెస్ట్ సిరీస్‌ను గెలుచుకున్న మొదటి భారత కెప్టెన్ కూడా (2018/19లో 2-1 విజయం) కోహ్లీనే కావడం విశేషం. అలాగే ప్రస్తుతం టెస్టు జట్టులో సీనియర్ కూడా కోహ్లీనే. ఒక్క జస్ప్రీత్ బుమ్రాను మినహాయిస్తే జట్టు పగ్గాలు అందుకునే ఆటగాడు మరొకరు లేరు. సో.. కోహ్లీకే సారథ్య బాధ్యతలు దక్కే అవకాశం ఉందని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక చెప్పుకొచ్చింది.

# టీమిండియాకు బ్యాడ్‌న్యూస్.. ఆఖరి టెస్టుకు స్టార్ పేసర్ దూరం

**హైదరాబాద్ పెన్ పవర్:** అసలే సిరీస్‌లో వెనుకపాటు.. సిడ్నీ టెస్టులో గెలిస్తేనే డబ్ల్యూటీసీ ఫైనల్ ఆశలు.. ఇటువంటి ఆలోచనల్లో తలమునకలై ఉన్న టీమిండియాకు బ్యాడ్‌న్యూస్ అందుతోంది. ఆస్ట్రేలియాతో జరగనున్న ఆఖరి టెస్టుకు భారత స్టార్ పేసర్ ఆకాష్ దీప్ దూరమయ్యాడు. ఈ విషయాన్ని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ధృవీకరించారు. వెన్ను గాయంతో కర్ణాటక పేసర్ సిడ్నీ టెస్టుకు దూరమయ్యాడని గంభీర్ పేర్కొన్నారు. తొలి రెండు టెస్టుల్లో బెంచ్‌కు పరిమితమైన ఆకాశ్ దీప్.. బ్రిస్బేన్, మెల్‌బోర్న్ టెస్టుల్లో బరిలోకి దిగాడు. ఈ రెండు మ్యాచ్‌ల్లో మొత్తం 87.5 ఓవర్లు వేసిన ఈ భారత పేసర్.. 5 వికెట్లు తీసుకున్నాడు. ఈ పని భారమే అతనిపై ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. అతిగా బౌలింగ్ చేయడం వల్ల అతనికి వెన్ను నొప్పి వచ్చి ఉంటుందని టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది.ప్రస్తుతం ఐదు మ్యాచ్‌ల బోర్డర్ -గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా 2-1 తేడాతో ఆధిక్యంలో ఉంది. జనవరి 3 నుంచి ప్రారంభమయ్యే ఆఖరి టెస్టులో టీమిండియా విజయం సాధిస్తే.. సిరీస్ సమం చేసుకోవచ్చు.. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ ఆశలు సంజీవంగా నిలుపుకోవచ్చు. అదే ఓడితే మాత్రం డబ్ల్యూటీసీ ఆశలు ముగిసినట్టే.



# అదీ తెలంగాణ అమ్మాయంటే: అర్జున అవార్డ్‌కు ఎంపికైన దీప్తి జివాంజి





**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్: 2024 సంవత్సరానికి సంబంధించిన క్రీడా అవార్డులను 2025, జనవరి 2వ తేదీన కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారం ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డుకు నలుగురిని ఎంపిక చేయగా.. మరో 32 మంది క్రీడాకారులను అర్జున అవార్డుకు సెలెక్ట్ చేసింది. ఐదుగురు కోచ్‌లకు ద్రోణాచార్య అవార్డులను ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖ గురువారం (జనవరి 2) జాబితా విడుదల చేసింది. ఈ లిస్ట్ లో తెలంగాణ అమ్మాయి దీప్తి జువాంజికి స్థానం దక్కింది.పారా అథ్లెట్ దీప్తి జివాంజి అర్జున అవార్డ్ వరించింది. దీప్తితో పాటు మరో తెలుగు యువతి అర్జున అవార్డుకు ఎంపిక అయ్యింది. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖకు చెందిన అథ్లెట్ జ్యోతి యర్రాజి కూడా అర్జున అవార్డ్ కు సెలెక్ట్ అయ్యింది. అవార్డ్ విజేతలకు 2025, జనవరి 17న న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరగనున్న ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులు ప్రధానం చేయనున్నారు. కాగా, వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి.. 2024లో పారిస్ వేదికగా జరుగిన పారాలింపిక్స్‌లో బ్రాంజ్ మెడల్ దక్కించుకున్న విషయం తెలిసిందే. 400 మీటర్ల టీ20 విభాగం ఫైనల్స్‌లో 55.82 సెకన్‌లలో రేస్‌ని కంప్లీట్ చేసి తెలంగాణ యువతి కాంస్య పతకం కొల్లగొట్టింది. తద్వారా పారాలింపిక్స్‌లో ఇంటలెక్చువల్ ఇంపెయిర్మెంట్ విభాగంలో భారత్‌కు తొలి ఒలంపిక్ మెడల్ సాధించిన అథ్లెట్‌గా దీప్తి దీప్తి జివాంజి రికార్డ్ క్రియేట్ చేసింది. దీనికి ముందు జపాన్‌లో జరిగిన వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లోను 400ల మీటర్ల రేస్‌ను 55.07 సెకన్లలో పూర్తి చేసి దీప్తి సరికొత్త చరిత్ర సృష్టించింది.

చిన్నప్పటి నుంచి మానసిక ఎదుగుదల సమస్యతో ఇబ్బంది పడ్డ దీప్తి.. ఖమ్మం డిస్ట్రిక్ అథ్లెటిక్ మీట్‌లో కోచ్ నాగపూరి రమేష్ కంట్లో పడింది. దీప్తి అద్భుత టాలెంట్ ను గుర్తించిన కోచ్ రమేష్.. ఆమెను హైదరాబాద్‌కి తీసుకొచ్చారు. భారత బ్యాడ్మింటన్ దిగ్గజం పుల్లెల గోపిచంద్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించి ట్రైయినింగ్ ఇప్పించారు.

హైదరాబాద్‌లో మెరుగులు దిద్దుకున్న దీప్తి తన సత్తా ఏంటో ప్రపంచానికి చూపించింది. పారిస్ పారాలింపిక్స్ లో మెడల్ గెలవడం ద్వారా దీప్తి పేరు తెలంగాణతో పాటు యావత్ దేశవ్యాప్తంగా మోరు మోగిపోయింది. ఈ నేపథ్యంలోనే విశ్వ క్రీడల్లో పతకం సాధించి దేశ జెండాను ప్రపంచ వేదికలపై రెపరెపలాడించిన దీప్తిని కేంద్రం అర్జున అవార్డుతో సత్కరించింది.

# ఫ్యాన్స్ కి షాక్ ఇచ్చిన ఇల్లి బేబ్..!



గోవా బ్యూటీ ఇలియానా న్యూ ఇయర్ నాడు ఫ్యాన్స్ కి షాక్ ఇచ్చింది. తన బోయ్ ఫ్రెండ్ మైఖేల్ ని పెళ్లాడిన అమ్మడు ఒక బాబుతో ఎంచక్కా హ్యాపీ ఫ్యామిలీ లైఫ్ ని ఎంజాయ్ చేస్తుంది. అంతకుముందు తన ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని ఆకట్టుకునే అమ్మడు ఈమధ్య ఎక్కువగా సోషల్ మీడియాలో ఉండట్లేదు. ఐతే అందుకు కారణం ఏంటన్నది ఆమె బయట పెట్టింది. మైఖేల్ తో పాటు తన బాబుతో ఫుల్ టైం కేటాయిస్తున్న ఇలియానా 2024 లో జరిగిన విశేషాలతో ఒక స్పెషల్ వీడియో చేసింది. ఆ వీడియోలో అమ్మడు రెండోసారి ప్రెగ్నెన్సీ అయిన విషయాన్ని వెల్లడించింది.

ఇలియానా రెండోసారి తల్లి కాబోతుందని తెలిసి ఆమె ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. హీరోయిన్ గా కెరీర్ కు ఫుల్ స్టాప్ పెట్టిన ఇల్లి బేబ్ కొన్నాళ్లు సోలోగానే కనిపించింది. ఐతే మైఖేల్ తో ప్రేమాయణం సాగించి పెళ్లికి ముందే తల్లైంది. బాబు పుట్టాక పెళ్లి చేసుకున్న ఇలియానా మళ్లీ ఇప్పుడు రెండోసారి గర్భం దాల్చింది. ఈ విషయాన్ని ఆమె 2024 డైరీ స్పెషల్ వీడియోలో చెప్పుకొచ్చింది.

**ఆకాంక్ష పూరి స్టైల్ జర్నీ స్ఫూర్తిదాయకంగా ఉంది**

ఒకప్పుడు తెలుగులో స్టార్ హీరోయిన్ గా ఒక ఊపు ఊపేసింది ఇలియానా. టాలీవుడ్ స్టార్ హీరోలందరితో అమ్మడు కలిసి నటించింది. అంతేకాదు సౌత్ లో వచ్చిన క్రేజ్ తోనే బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. ఐతే అక్కడ మాత్రం ఇలియానాకు ఆశించిన స్థాయి రెస్పాన్స్ రాలేదు. సౌత్ సినిమాల కన్నా బాలీవుడ్ లో గ్లామర్ షోలో కూడా రెచ్చిపోయినా కూడా అమ్మడికి కాలం

కలిసి రాలేదు. ఐతే మళ్లీ సౌత్ సినిమాల్లో ప్రయత్నాలు చేసినా లాభం లేకుండా పోయింది.15 ఏళ్ల క్రితం ఇలియానా టాలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తూ క్రేజీ ఫ్యాన్స్ ని ఏర్పరచుకుంది. ఐతే తెలుగులో స్టార్ ఇమేజ్ ఉన్న టైం లో బాలీవుడ్ ఆఫర్ రాగానే అక్కడకి చెక్కేయడంతో ఇక్కడ మేకర్స్ హర్ట్ అవ్వడంతో తిరిగి ఛాన్స్ ల కోసం వచ్చినా అమ్మడిని పట్టించుకోలేదు. ఐతే ఇలియానా ఫ్యామిలీ లైఫ్ ని ఎంజాయ్ చేస్తూ ఇలా అడపాదడపా సోషల్ మీడియాలో తన ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. ఐతే ఇలియానా ప్రెగ్నెన్సీ వార్త విన్న అమ్మడి ఫ్యాన్స్ ఎలా రియాక్ట్ అవ్వాలో తెలియక సైలెంట్ గా ఉన్నారు.



**ఆకాంక్ష పూరి స్టైల్ జర్నీ స్ఫూర్తిదాయకంగా ఉంది**



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com